


# విజయభాను




విశాఖపట్నం, సోమవారం 09-10-2017 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 26 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం

## విజయవంతం చేయాలి

- మంత్రి కామినేని శ్రీనివాస్



విశాఖపట్నం : చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ ఇంద్రధనుష్ వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు వ్యాధినిరోదక టీకాలను వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం నేటికి నాలుగు ఫేజ్‌లు పూర్తియ్యాయని 5వ విడత దేశ వ్యాప్తంగా 173 జిల్లాలలో ప్రారంభించడం జరిగిందన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడి

తరువాయి 2లో



### ఈ అనుభవాన్ని

## దేనితోనూ పోల్చలేం

- నేను ఇలా ఉండటానికి మీరే కారణం
- బౌద్ధ శిక్షణా కేంద్రంగా వాద్ నగర్ విలసిల్లింది
- శర్మిష్ట సరస్సును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- నెలలో ఒక రోజు వైద్యులు ఉచిత సేవలు చేయాలి

ప్రధాని నరేంద్ర మోదీ



అహ్మదాబాద్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆయన స్వస్థలం వాద్‌నగర్‌లో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఫీల్డ్ మార్షల్ కరియప్ప గతంలో తన స్వగ్రామానికి వెళ్ళినపుడు చెప్పిన మాటలను ప్రస్తావించారు. సొంతూరి ప్రజలు స్వాగతం చెప్పినపుడు కలిగే అనుభవాన్ని, మరి దేనితోనూ పోల్చడం సాధ్యం కాదని కరియప్ప అన్నారని మోదీ చెప్పారు. ప్రస్తుతం తనకు కూడా అటువంటి భావాలే కలుగుతున్నాయని తెలిపారు.

నేను ఈ రోజు ఇలా ఉండటానికి కారణం వాద్‌నగర్, ఇక్కడి ప్రజలేనని తెలిపారు. గుజరాత్ ప్రజల కోసం తాను మరింత శ్రమిస్తానన్నారు. వాద్‌నగర్ ప్రజలు తనకు బోధించిన ఆదర్శాల మేరకు పని చేస్తానని వాగ్దానం చేశారు. వాద్ నగర్ గొప్పతనాన్ని వివరిస్తూ పురావస్తు శాఖ పరిశోధనల్లో వాద్ నగర్‌లో బయటపడిన వాస్తవాలు ప్రపంచ మానవాళికి కీలకంగా నిలిచినట్లు తెలిపారు. ప్రజలు నిరంతరం నివసించే ప్రాంతం ప్రపంచంలో వాద్ నగర్

తరువాయి 2లో



### చిటికెలో యుద్ధానికి సిద్ధం : ఎయిర్ చీఫ్ మార్షల్ ధనోవా

న్యూఢిల్లీ : యుద్ధం వస్తే పోరాడటానికి భారత వాయు సేన సిద్ధంగా ఉందని, చిటికె వేసినంత తక్కువ సమయంలో స్పందిస్తుందని ఎయిర్ చీఫ్ మార్షల్ బీ ఎస్ ధనోవా చెప్పారు. వాయు సేన దినోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశానికి ఏదైనా భద్రతాపరమైన సవాలు ఎదురైతే ఎదుర్కొనేందుకు సంపూర్ణంగా, సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వాయుసేన మరింత విస్తృత వ్యూహాత్మక సామర్థ్యాన్ని సొంతం చేసుకుంటోం దన్నారు. సైన్యం, నావికా దళం,

తరువాయి 2లో

## మహారాష్ట్రలో విషాదం

### నెలలో 20 మంది రైతులు మృత్యువాతపడ్డారు



ముంబయి: మహారాష్ట్రలోని యావత్మాల్ ప్రాంతంలో విషాదం చోటుచేసుకుంది. నెల రోజుల వ్యవధిలోనే క్రిమిసంహారక మందుల ప్రభావంతో 20మంది రైతులు మృత్యువాతపడ్డారు.

మరో 700 మంది ఆస్పత్రి పాలయ్యారు. వీరిలో 25మంది కంటిచూపు కోల్పోయారు. క్రిమిసంహారక ముందులు చల్లేటప్పు డు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఈ విషాదం చోటుచేసుకున్నట్లు ఆస్పత్రి వె%ద్యులు తెలిపారు. ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 600 మంది క్రిమిసంహారక మందుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మందులు చల్లేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో కంటిచూపు కోల్పోవడం, తలనొప్పి, దద్దుర్లు, తల తిరగడం వంటి లక్షణాలు కన్పించడంతో వంద మందికిపైగా రైతులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ముంబయి నుంచి 670 కిమీల దూరంలో ఉన్న యావత్మాల్ జిల్లాలో గతంలో ఎందరో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు ఇదే ప్రాంతంలో క్రిమిసంహారక మందుల కారణంగా రైతులు చనిపోవడం గమనార్హం. అయితే మందులు చల్లే పరికరాల్లో కొత్త మోడళ్లు రావడం వాటిపై రైతులకు సరైన అవగాహన లేకపోవడం కూడా ఓ కారణమేనని నిపుణులు చెబుతున్నారు.

### అకృత్యాలకు పాల్పడే వారిని

## వదిలేది లేదు

- కె.జి.హెచ్. వైద్య సేవలు సంతృప్తిగా వుంది

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి



విశాఖపట్నం : మహిళలు, పిల్లలపై అఘుత్యా లకు పాల్పడే వారిని వదిలేది లేదని, వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి తెలి పారు. ఆదివారం ఆమె కెజిహెచ్‌ను సందర్శించారు.

వార్డుల్లో పర్యటిస్తూ అక్కడ అందిస్తున్న సేవలపై ఆరాతీసీ సంతృప్తిని వ్యక్తంచేశారు. అయితే పడకల కొరత ఉందని, వీటి సంఖ్య ఇంకా పెంచవలసి ఉందన్నారు. ప్రభుత్వ పరంగా మహిళలకు, పిల్లలకు అనేక పథకాలను అమలుచేయడం జరుగుతోందని, వీటిపై విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. లైంగిక దాడులకు పాల్పడేవారు వారి జీవితాలను నాశనంచేసు కోవడమే కాక ఇతర జీవితాలను పాడుచేస్తు న్నారన్నారు. అలాంటి వారిపై ఏ ఒక్కరూ జాలి పడకూడదని హితవు పలికారు.

ఈ సందర్శనలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున, ఐసిడిఎస్ పిడి చిన్నయీ దేవి, ఆసుపత్రి ఆర్ఎం ఒ శాస్త్రి తదితరులు హాజరైనారు.

### అమరావతిలో 123 మంది రైతులకు సువర్ణావకాశం!

అమరావతి: రాజధాని ప్రాంతంలోని రైతులు ప్రభుత్వం సువర్ణావకాశం కల్పిస్తోంది. రాజధాని నిర్మాణం కోసం భూములను ఇచ్చిన రైతులను ప్రభుత్వం సింగపూర్ పర్యటనకు తీసుకెళ్ల నుందని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు.

భూములిచ్చిన రైతులందరి నుంచి 123 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసినట్లు మంత్రి చెప్పారు. మొత్తం 123 మంది రైతులను నాలుగు బృందాలుగా సింగపూర్‌కు పంపిస్తామని మంత్రి నారాయణ అన్నారు. సీఆర్డీఏ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన లాటరీ ప్రక్రియలో సీఆర్డీఏ కమిషనర్ శ్రీధర్ కూడా పాల్గొన్నారు. సింగపూర్ అభివృద్ధిని రైతులకు స్వయంగా చూపించేందుకే ఈ ఏర్పాటు చేశామని శ్రీధర్ చెప్పారు.







### టేకిట్ ఈజీ




హాలిడేస్ అయ్యాయి... త్వరగా ఫ్రెషప్ అవ్వండి! అసలే అంతా ట్రాఫిక్ జామ్ !!


## ఉగ్ర కార్యకలాపాలు తగ్గాయి: జైట్లీ



వాషింగ్టన్: పెద్ద నోట్ల రద్దు కారణంగా జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గాయని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. స్వచ్ఛభారత్, జీఎస్‌టీ, పెద్దనోట్ల రద్దు వంటి చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదన్న ఆరోపణలను ఖండించారు. చండీగఢ్, జమ్ముకశ్మీర్ వంటి రాష్ట్రాల్లో ఉగ్రవాద కార్యకలాపాలు వేగంగా తగ్గుముఖం పట్టాయన్నారు. అంతేకాకుండా వారికి అందుతున్న నిధులు సైతం స్తంభించిపోయాయన్నారు.

బర్కిల్లీ ఇండియా కాన్ఫరెన్స్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైట్లీ మాట్లాడారు. ప్రస్తుతం అక్కడక్కడా ఉగ్ర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అయితే నిజమేంటంటే సుమారు 5 నుంచి 10వేల మంది ఆందోళనకారులకు ఉగ్రసంస్థలు డబ్బులిచ్చి రాళ్లు రువ్వే కార్యక్రమాలను చేపడుతున్నాయి. గత 8-10 నెలల్లో అలాంటి ఘటనలు ఎందుకు జరగలేదు అని ప్రశ్నించారు.

# రగులుతున్న ఇంధన ట్యాంకర్



ముంబయి: ముంబయి తీరానికి సమీపంలో ఉన్న బచర్ ద్వీపంలో మంటలు ఇంకా ఆరలేదు. ఇక్కడ ఉన్న ఓ భారీ ఇంధన ట్యాంకు మంటల్లో చిక్కుకుంది. దీంతో గత రెండు రోజులుగా ఇక్కడ భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. సమీపంలో ఉన్న మిగిలిన ట్యాంకర్లకు అగ్నికీలలు వ్యాపించకుండా రసాయన నురుగను వినియోగిస్తున్నారు.

బచర్ ద్వీపంలో పోర్టు ట్రస్ట్‌కు చెందిన ఇంధన నిల్వలు ఉన్నాయి. ద్వీపం నుంచి ఎగసిపడుతున్న జ్వాలలు సుదూర ప్రాంతల వరకూ కనిపిస్తున్నాయి. ఈ మంటల కారణంగా ఆ ప్రాంతంతో ఆకాశం నల్లగా మారిపోయింది.

# వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం



నెల్లూరు : రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెలగపూడిలోని సచివాలయం రెండో బ్లాకు మొదటి అంతస్తులో తన కొత్త ఛాంబరును ఆయన ప్రారంభించారు. ఈ మేరకు శాస్త్రోత్తంగా పూజలు నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయ రంగంలో అనేక నూతన విధానాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయరంగానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అద్భుతమైన ఫలితాలు సాధించగలుగుతున్నామని చెప్పారు. కొత్త ఛాంబరు ప్రారంభోత్సవానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు. వీరిలో తెదేపా జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, నాయకులు పరసా రత్నం, నెలవల సుబ్రహ్మణ్యం, భాజపా జిల్లా అధ్యక్షులు సురేంద్రరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితోపాటు మంత్రి భూమా అఖిలప్రియ, ఎమ్మెల్యేలు భూమా బ్రహ్మానందరెడ్డి, బోడే ప్రసాద్, వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్ ఎం. హరిజవహార్ లాల్, ఆచార్య ఎన్జీరంగ వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ దామోదర్‌నా యుడు, ఉద్యానవన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ బి. శ్రీనివాసులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి జడ్. శివప్రసాద్, ఉపాధ్యక్షులు పాముల రమణయ్య, సాంస్కృతిక విభాగంనా యకులు శింగంశెట్టి మురళీ మోహన్‌రావు, బీసీ నాయకులు అన్నం దయాకర్‌గౌడ్, గ్రామీణం నియోజకవర్గ నాయకులు చిరమన శ్రీనివాసులురెడ్డి, దామోదరం తదితరులు సోమిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



*ysr కుటుంబం 39 వార్డ్ లో బూత్ కమిటీ సభ్యులు ఏకలవ్య కోలనీ లో ఇంటింటికీ వెళ్ళి నవరత్నాలు పధకము గురించి తెలియచేసిరి .ఈ కార్యక్రమానికి ysrcp సమన్వయకర్త సనపల చంద్ర మౌళి పోల్గొన్నారు*



***15వ వార్డులో దొండపర్తి వద్ద వార్డు మండవారి వీధిలో టిడిపీ ప్రెసిడెంట్ అల్లూరి సత్యన్నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రన్న బీమా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్‌కెఎంఎల్ అలయం మెంబర్ కథా భాస్కరరావు పాల్గొన్నారు. ఇంకా పి.వి. రమణరావు, పి. లక్ష్మీ, శివప్రసాద్, కోటేవ్వరరెడ్డి, శంకరరావు, వెంకటేష్, వెంకన్న, రవి, టిడిపి కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.***

# సొంత లక్ష్యాలతోనే నాణ్యమైన విద్య

చెన్నై : విద్యాసంస్థలు సొంత లక్ష్యాలను పెట్టుకుని ముందుకు సాగినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని విద్యావేత్తలు పేర్కొన్నారు. నగరంలోని ప్రముఖ హోటల్‌లో ఎడ్యుకేషన్ ప్రమోషన్ సొసైటీ ఫర్ ఇండియా (ఈపీఎస్ఐ) అధ్వర్యంలో జాతీయ సదస్సు జరిగింది. ఇందులో దేశంలో విద్యాసంస్థలకు గుర్తింపు, ఇంజినీరింగ్ ఇనిస్టిట్యూషన్లకు ర్యాం కులు, నాణ్యమైన విద్యకు భరోసా, వాటికి ఉన్న అవకాశాలు, ఎదురయ్యే సవాళ్ల అంశాలపై వక్తలు ప్రసంగించారు.

# పొగాకు రైతు సంక్షేమానికి కృషి అభినందనీయం

ఒంగోలు : పొగాకు రైతుల సంక్షేమానికి విస్తరణ విభాగం కార్యనిర్వహణాధికారిగా బీఎన్ మిత్రా చేసిన కృషి అభినందనీయమని పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యనిర్వహణాధికారి ఉమా మహేశ్వరరావు కొనియాడారు. బోర్డు ఉద్యోగులు, రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక దక్షిణ బైపాస్ సమీపంలోని ప్రాంతీయ కార్యాలయంలో బీఎన్ మిత్రా ఉద్యోగ విరమణ సన్మానసభ జరిగింది. ఈ సందర్భంగాఆర్ఎం మాట్లాడుతూ మార్కెట్ సంక్షోభం సమయంలో వ్యాపారులతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేశారని అన్నారు. మిత్రా మాట్లాడుతూ తాను ఉద్యోగ విరమణ పొందినా.. తన తండ్రి బి.వి.శివయ్య ఫౌండేషన్ ద్వారా రైతు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. పొగాకు రైతును గత రెండేళ్లుగా ఇబ్బందులకు గురి చేస్తున్న మల్లె నివారణకు మందు కనిపెట్టిన శాస్త్రవేత్తకు తమ ఫౌండేషన్ ద్వారా రూ.లక్ష నగదు బహుమతి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన బీఎన్ మిత్రాను జిల్లాలోని ఉద్యోగులు, రైతు నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎల్ఎస్, ఎన్ఎల్ఎస్ ప్రాంతీయ కార్యనిర్వహణాధికారులు రత్నసాగర్, చంద్రశేఖర్, ఐటీసీ లీఫ్ మేనేజరు సాయిరెడ్డి, పొగాకు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు పమ్మి బద్రిరెడ్డి, రైతు నాయకులు పోతుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థులకు
## *కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనాల గడువు పెంపు*

నెల్లూరు : 2017-18 సంవత్సరానికి మైనార్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఉపకార వేతనాల గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు మైనార్టీ కార్పొరేషన్ ఇ.డి. కె.నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలకు ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలకు ఇంటర్మీడియట్ ఆపై కోర్సులు చదువుతున్న వారు దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తు చేసిన తరువాత వాటి పత్రాలను ఆయా పాఠశాలలు, కళాశాలల్లో సమర్పించాలన్నారు.

మెరిట్ కమ్ మీన్స్ బేసెడ్ ఉపకార వేతనాలకు వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న వారు దరఖాస్తు చేసి, పత్రాలను కళాశాలల్లో అందించాలన్నారు. ఫ్రెషర్, రెన్యూవల్ విద్యార్థులు ఈనెల 31వ తేదీ లోపల చేయాలన్నారు.

# 20 నుంచి టి.కృష్ణ వర్ధంతి సభలు



ఒంగోలు : సినీ దర్శకుడు టి.కృష్ణ వర్ధంతి సభలను 20, 21తేదీల్లో ఎన్టీఆర్ కళాక్షేత్రకంలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు తెలిపారు. కేశవస్వామిపేట మల్లయ్య లింగం భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. నేటి భారతం, ప్రతిఘటన తదితర చైతన్యాత్మక చిత్రాలు నిర్మించి సమాజానికి తనవంతు సేవ చేసిన టి.కృష్ణను చలనచిత్ర రంగ ధ్రువతారగా పేర్కొన్నారు. ఆయనకు విద్యార్థి దశ నుంచే ప్రజానాట్య మండలితో అనుబంధం ఉందని చెబుతూ.. ఒక పర్యాయం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగానూ సేవలందించారని గుర్తు చేశారు. వర్ధంతి సభల్లో భాగంగా తొలిరోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి జూనియర్స్ సీనియర్స్ విభాగాల్లో పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలు, రెండో రోజు 15 నుంచి 35 ఏళ్లలోపు వారికి లలిత గీతాలు, జానపద, ప్రబోధ గీతాల పోటీలు ఉంటాయన్నారు. ప్రతి రోజూ రాత్రిపూట టి.కృష్ణ దర్శకత్వం వహించిన చిత్రాలు ఉచితంగా ప్రదర్శిస్తామన్నారు. అందరూ ఆహ్వానితు లేనన్నారు. ముగింపు సభకు చలనచిత్ర నటుడు గోపీచంద్ హాజరై తన తండ్రి పేరిట విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తారన్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునేవారు 15వతేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 88853 20608, 7075152779, 9490004321లో సంప్ర దించాలన్నారు. సమావేశంలో పీవీఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ మహాసభ జయప్రదానికి పిలుపు

నెల్లూరు : ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు రీజియన్ ఆరరో మహాసభను జయప్రదం చేయాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఎజ్రాశాస్త్రి పిలుపు నిచ్చారు. ఆర్టీసీ ప్రాంగణంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల పదో తేదీన ఉదయం 10గంటలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో మహాసభ జరుగుతుందని తెలిపారు. అసోసియేషన్ ఏర్పడి నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్మికుల సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నారని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ కార్మికుల సమస్యలకు తక్షణ పరిష్కారం లబిస్తోందన్నారు. ఈ నెల 10వ తేదీన జరిగే రీజియన్ మహాసభలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పది డిపోల కార్మికులందరూ ఈ మహాసభలో పాల్గొని వారి వారి సమస్యలను మహాసభ దృష్టికి తీసుకు రావడంతో పాటు సభను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ మహాసభకు ఆర్టీసీ ఈడీ జి. మహేశ్వరా, ఆర్ఎం రవివర్మ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు తదితరులు హాజరవు తారని తెలిపారు. ఈ సమావేశంలో అసోసి యేషన్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు దువ్వూరు శ్రీనివాసులు, టి. నరశింహులు, సభ్యులు కె. పెంచలయ్య పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఈ అనుభవాన్ని దేనితోనూ పోల్చలేం

ఒక్కటేనని తెలిపారు. ప్రాచీన కాలంలో ప్రధాన బౌద్ధ శిక్షణా కేంద్రంగా వాద్ నగర్ విలసిల్లిందని చెప్పారు. శర్మిష్ట సరస్సును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

రక్తదానం చేసినా, ఇతర దానాలు చేసినా చాలా సంతోషిస్తూ ఉంటారని, పేద బాలలకు కూడా సాయపడాలని, వారిలో రోగ నిరోధక శక్తి పెరిగేలా కృషి చేయాలని కోరారు. అలా చేస్తే దేవుడు దీవిస్తాడన్నారు. నెలలో ఒక రోజు ఉచిత సేవలు చేయాలని వైద్యులను కోరారు. ప్రతి నెలా 9న వైద్యులు ఉచిత సేవ చేస్తే పేద మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. శిశు మరణాలు, ప్రసూతి మరణాలు తగ్గుతాయన్నారు. ఆరోగ్య సంరక్షణ అందరికీ అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. స్టెంట్ల ధరలను తగ్గించామని చెప్పారు.

### చిటికెలో యుద్ధానికి సిద్ధం : ఎయిర్ చీఫ్ మార్షల్ ధనోవా

వాయు సేన ఉమ్మడి దళాన్ని ఏర్పాటు చేయడానికి కృషి జరుగుతోందన్నారు. పఠాన్‌కోట్‌లో గత ఏడాది జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం అన్ని వాయుసేన స్థావరాల్లోనూ భద్రతను పెంచినట్లు తెలిపారు.

## మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం విజయవంతం చేయాలి



గుజరాత్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. మన రాష్ట్రంలో తూర్పుగోదావరి, నెల్లూరు జిల్లాలలో సంబంధిత మంత్రుల సమక్షంలో ప్రారంభించడం జరిగిందన్నారు. మిషన్ ఇంద్రధనుష్ ముఖ్య ఉద్దేశ్యం ఇంకా టీకాలు వేయని మిగిలిపోయిన చిన్నారులు, గర్భిణీల కొరకు వేయడం జరుగుచున్నదన్నారు. 90 శాతం టీకాల లక్ష్యంగా చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతిచిన్నారికి పూర్తిస్థాయిలో వ్యాధినిరోధక టీకాలు వేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్టోబర్ నెల నుండి జనవరి 18 వరకు ప్రతినెల వారం రోజులపాటు నిర్వహించే విధంగా చూడాలన్నారు.

రాష్ట్రంలో మలేరియా చాలావరకు తగ్గిందన్నారు. ప్రతిజిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని, కలెక్టర్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. కె.జి.హెచ్. ఏరియా ఆసుపత్రులలో ప్రత్యేకంగా వార్డులను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రాష్ట్రానికి త్వరలో 21 లక్షల 50 వేల మెడికేటెడ్ దోమ తెరలను పంపిణీచేయనున్నామని మంత్రి తెలిపారు. వాటి వాడుక విధానానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మెడిటెక్ జోన్‌లో ఎటువంటి అవకతవకలు జరగలేదన్నారు. నిబంధనల ప్రకారం ఎస్క్రో ఖాతా వివరాలు ఇవ్వనందున టెండర్లను రద్దుచేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టును దశలవారిగా పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రమేష్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ జీవనరాణి ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల జాబితా తయారీకి కసరత్తు

### అర్బన్‌లో 3, రూరల్‌లో 14 కౌంటర్ల ఏర్పాటుకు నిర్ణయం

### వారంలో షెడ్యూల్ విడుదల

గుంటూరు: రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిని నిండా ముంచిన అగ్రిగోల్డ్ బాధితుల జాబితాను తయారు చేసేందుకు సీఐడీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాల వారీగా ఆయా బాధితుల వివరాలను రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నారు. అయితే ఈనెల 4 నుంచి అగ్రిగోల్డ్ బాధితులు సం బంధిత పోలీస్ స్టేషన్లలో వివరాలు ఇవ్వాలంటూ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఇచ్చిన ప్రకటనతో బాధితులు పోలీస్‌స్టేషన్లకు క్యూ కట్టారు. అయితే పోలీస్ స్టేషన్లకు ప్రభుత్వం నుంచి గాని, సీఐడీ విభాగం నుంచి కాని ఎటువంటి ఆదేశాలు రాకపోవడంతో వారు ఆయా విజ్ఞప్తులు స్వీకరించడం లేదు.

సీఐడీ కార్యాలయానికి వెళ్ళాలని సూచిస్తున్నారు. దీంతో బాధితులు సీఐడీ కార్యాలయానికి వెళితే త్వరలోనే తాము ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఆయా వివరాలు స్వీకరిస్తామని స్పష్టం చేస్తున్నారు. పత్రికల్లో వచ్చిన ప్రకటన ఆధా రంగా పలు స్టేషన్లలో మాత్రం బాధితుల నుంచి వివరాలు తీసుకుంటున్నారు. పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో ఇప్పటి వరకు ఏడుగురు బాధితులు తమ వద్ద ఉన్న ఆధారాలను అందజేశారు. కొన్నిస్టేషన్లలో తీసుకుంటుండగా అత్యధిక స్టేషన్లలో తిరస్కరిస్తున్నారు.

*బాధితుల గుర్తింపునకు కార్యాచరణ...*

జిల్లా వ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితులను గుర్తించేందుకు సీఐడీ అధికారులు కార్యాచరణను రూపొందిస్తున్నారు. ఇందుకు గాను జిల్లాలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి బాధితుల నుంచి ఆయా ఆధారాలు, వివరాలు సేకరించాలని నిర్ణయించారు. అయితే సీఐడీ విభాగానికి కౌంటర్ల ఏర్పాటుకు అవసరమైన సిబ్బంది లేకపోవడంతో జిల్లా పోలీసు అధికారుల సహకారం తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా గుంటూరు అర్బన్‌లో 3, రూరల్‌లో 14 కౌంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏఏ మండలాల బాధితులు, ఏఏ తేదీల్లో ఏ కౌంటర్లలో తమ వద్ద ఉన్న ఆధారాలు సమర్పించాలనేదానిపై పోలీసు అధికారులు షెడ్యూల్ రూపొందిస్తున్నారు. ఈ వారంలో షెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు.

అర్బన్‌లో పోలీసు కల్యాణ మండపం, ప్రత్తిపాడు, మంగళగిరిలలో కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే రూరల్ జిల్లా పరిధిలో మాచర్ల, గురజాల, పిడుగురాళ్ళ, నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట, సత్తెనపల్లి, ఫిరంగిపురం, అమరావతి, పొన్నూరు, రేపల్లె, తెనాలి, బాపట్ల, చుండూరు తదితర కేంద్రాల్లో ఆయా కౌంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బాధితులు ముఖ్యంగా తాము చెల్లించిన మొత్తానికి సంబంధించిన బాండ్లు, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ల జిరాక్స్ కాపీలను అందించాల్సి ఉంటుంది. బాండ్లు లేని పక్షంలో ఏదైనా ఆధారం ఉన్నా సరిపోతుందని అధికారులు అంటున్నారు. బాధితులు ఆన్‌లైన్‌లో కూడా తమ ఆధారాలను సమర్పించవచ్చని అధికారులు తెలిపారు.

*సిబ్బందికి ప్రత్యేక శిక్షణ*

త్వరలో ఏర్పాటు చేయనున్న కౌంటర్లలో ఆయా విజ్ఞప్తులు స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఇప్పటికే సీఐడీ అధికారులు డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఎంపిక చేశారు. వారికి తగిన శిక్షణ ఇస్తున్నారు. సీఐడీ అధికారుల పర్యవేక్షణలో ఎల్ అండ్ వో పోలీసులు ఆయా కౌంటర్లలో బాధితుల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తారు.

*కౌంటర్ తెరిచే వరకు వేచి ఉండాలి*

జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితులు ఆందోళన చెందాల్సిన పని లేదని పోలీసు, సీఐడీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రతి ఒక్కరిని గుర్తిస్తామని వారి వద్ద ఉన్న ఆధారాన్ని స్వీకరిస్తామని స్పష్టం చేస్తున్నారు. ఏ మండలానికి సంబంధించిన వారు ఏ ప్రాంత కౌంటర్‌లో ఏఏ రోజుల్లో విజ్ఞప్తులు ఇవ్వాలనేది స్పష్టంగా ప్రకటిస్తామని అప్పటి వరకు వేచి ఉండాలని కోరుతున్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ మాతృమూర్తి తైనాల దాలమ్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు









## నిర్దేశించిన కార్యక్రమాలను సకాలంలో నిర్వహించండి

విశాఖపట్నం : నిర్దేశించి కార్యక్రమాలను సకాలంలో నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా 32వ వార్డు కార్యాలయాన్ని శనివారం సందర్శించి బయోమెట్రిక్ పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లు, డ్రెయిన్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా తడి-పొడి చెత్త సేకరణ - విభజన పై అవగాహన పెంపొందించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

అనంతరం సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించి జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లకు నగర స్వచ్ఛత, సుందరీకరణ లో భాగస్వాములు కావాలని కోరారు.

అనంతరం నగరంలోని పలు ప్రాంతాలలో పర్యటించి సూచనలు చేశారు. పర్యటనలో నాలుగవ జోన్ ఇన్‌ఛార్జి కమిషనర్ సత్యనారాయణ, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుకు జన్మదిన వేడుకలు

రాంచి: ఝార్ఖండ్‌లోని అటవీశాఖాధికారులు ఓ ఏనుగుకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. జంషెడ్‌పూర్‌లోని ఓ పాఠశాల విద్యార్థుల సమక్షంలో భారీ కేక్‌ను కట్‌చేసిన అధికారులు.. రజనీ అనే ఏనుగుకు జన్మదిన వేడుకలు జరిపారు. ఎనిమిదేళ్ల క్రితం స్వర్ణరేఖా నదిలో ప్రాణాపాయస్థితిలో ఉన్న రజనీని చూసిన స్థానికులు అటవీశాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న అటవీశాఖ అధికారులు ఏనుగును రక్షించారు. ఆ రోజు నుంచి ఏటా జన్మదిన వేడుకలు జరుపుతున్నారు. జంతు సంరక్షణపై అందరికీ అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### పేద బాలికలకు రక్షణ

ముస్లిం బాల బాలికల కోసం గురుకులా ల ఏర్పాటు జరిగింది. మొదట్లో ముస్లింలు తమ బాలికలను గురుకులాలకు పంపించరనే ప్రచారం సాగింది. కానీ తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన రావడం వల్ల గురుకులాలు విజయవంతంగా నడుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన షాదీ ముబారక్ మొదలుకొని అనేక రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమాజంలో పరివర్తనను తీసుకొస్తాయి. రాజకీయ వ్యవస్థ, సామాజిక ప్రముఖులు కూడా ప్రజలను చైతన్యవంతం చేసి పేద అమాయక తల్లిదండ్రులను చైతన్యవంతులను చేయాలె. హైదరాబాద్ పాతబస్తీలోని పేద అమాయక బాలికలను పెండ్లి పేరిట గల్ఫ్ దేశాలకు తరలించి మోసం చేస్తున్న దుర్మార్గులను పట్టి బంధించడం అభినందనీయం. అవినీతి అక్రమాల ను నిరోధించి సక్రమ పాలన సాగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ కృత నిశ్చయానికి ఇది మరొక తాజా ఉదాహరణ. ఎడారి దేశంలో చిక్కిపోయిన బాధితురాలి ఉదంతం ఇటీవల వెలుగులోకి రావడంతో ఆమెను తీసుకురావడానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ బాధితురాలి ఉదంతంతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం విదేశీ పెండ్లి కొడుకుల తరఫు ఏజెంట్లు, స్థానిక దళారులు, హోటళ్ళ యజమానులపై నిఘా వేసింది. ఈలోగా తల్లిదండ్రులు ఎడారి దేశానికి చెందిన ఒక వృద్ధుడికి తనను కట్టబెడుతున్న విషయం తెలిసిన ఒక పదహారేండ్ల బాలిక సాహసంతో, సమయస్ఫూర్తితో పోలీసులకు సమాచారం అందించింది. అప్పటికే కండ్లల్ల వత్తులు వేసుకొని గాలిస్తున్న పోలీసులు ఈ సమాచారం ఆధారంగా వలపన్నారు. దళారులు యువతులను హోటళ్ళకు తీసుకువచ్చి విదేశీ వరులకు చూపిస్తున్న కార్యక్రమాలను చిత్రీకరించడంతో పాటు అనేక ఆధారాలు సేకరించి ఈ దుర్మార్గులను అరెస్టు చేశారు. బాలికల అక్రమ తరలింపులో కీలక పాత్ర పోషిస్తున్న ముంబైలోని ప్రధాన ఖాజీ, మరో ఇద్దరు ఖాజీలు, ఐదుగురు దళారులు, నలుగురు లాడ్జీల యజమానులతో పాటు గల్ఫ్ దేశాలకు చెందిన ఎనమండుగురు షేక్‌లను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఈ విధంగా పన్నెండు మంది బాలికలను మోసగాళ్ళ చేతిలో పడకుండా కాపాడారు. ఈ బాలికల తరలింపు ముఠాను కాపుకాసి పట్టుకోవడం ద్వారా తెలంగాణలో ఎటువంటి అక్రమాలకు తావు ఉండదనే కఠిన సందేశాన్ని సంఘ వ్యతిరేక శక్తులకు పంపినట్టయింది. అరబ్ వరుడిని వివాహడిన బాలికలు అక్కడ విలాసవంతమైన జీవితం గడుపుతారని దళారీలు పేద తల్లిదండ్రులను నమ్మిస్తారు. పేదరికం మూలంగా బిడ్డకు పెండ్లిచేయలేని తల్లిదండ్రులు వీరి మాటలు నమ్ముతారు. కానీ దొంగ పెండ్లి కొడుకులు విదేశాలకు తరలించిన ఈ అమాయక బాలికలను వ్యభిచార కూపంలోకి దింపుతారు. పేద బాలికలను గుర్తించడం మొదలుకొని మైనర్ బాలికలకు వయసు ఎక్కువగా చూపించే ధ్రువపత్రాల ను తయారుచేయడం, విదేశాలకు తరలించడం వరకు ముఠాలు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నాయి. దాదాపు రెండున్నర దశాబ్దాల కిందట ఒక పదకొండేండ్ల బాలికను ఎనభై ఏండ్ల అరబ్ షే క్ వివాహం చేసుకొని విదేశాలకు తరలిస్తున్నప్పు డు, ఒక ఎయిర్ హోస్టెస్ గమనించి ఆమెను రక్షించింది. ఈ ఉదంతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పెండ్లి పేరిట అమాయక బాలికలను అరబ్ దేశాలకు తరలించి వారి జీవితాలను బలితీసుకుంటున్న తీరు ప్రపంచం దృష్టికి వచ్చింది. ఆనాటి నుంచి ఇటువంటి దారుణాలు బయట పడినప్పుడల్లా పాతబస్తీలోని బాలికలు బలవుతున్నారనే సానుభూతి వ్యక్తమవుతూనే ఉన్నది. అందరూ ఈ దారుణాలపై అప్పటి మందం చర్చించి మరిచిపోయారు. కానీ వీటిని నిరోధించడానికి ప్రయత్నా లు జరుగలేదు. పాతబస్తీలోని ముస్లిం కుటుంబాల పేదరికంపై కూడా తగినంత చర్చ జరుగనేలేదు. తెలంగాణ ఏర్పడిన తరువాత పరిస్థితిలో మార్పు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధ కార్యకలాపాలను కఠినంగా అణిచివేస్తున్నది. పేకాటలు, కల్తీ వ్యాపారాలు, గుడుంబాలు మొదలైన వాటిని అరికట్టడంలో విజయవంతమైం ది. పోకిరీల ఆటలు సాగడం లేదు. ప్రభుత్వం అనేది ఒకటున్నదనీ, చట్టబద్ధ పాలన సాగుతున్నదనీ ఇప్పుడు అనుభవానికి వస్తున్నది. పాతబస్తీ బాలికలను తరలించే కార్యకలాపాలను అడ్డుకోవడానికి కఠిన చట్టం తేవాలని నెల రోజుల కిందటే నిర్ణయించింది. ముందుగా ఆర్డినెన్స్ తేవడానికి సమాయత్తమైంది. అయితే న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్తగా రూపొందిస్తున్నది. ఇక్కడి యువతులను పెండ్లి చేసుకోవడానికి నిబంధనలను కూడా కఠినత రం చేసి పకడ్బందిగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.

## దొరికేశాడు



చెన్నై : రెండాకుల గుర్తుకోసం లంచం కేసులో టీటీవీ దినకరన్‌పై పోలీసులు బలమైన సాక్ష్యాధారాలను సేకరించే పనిలో పడ్డారు. హవాలా బ్రోకర్‌తో సంభాషణ దినకరన్ స్వరమే అని నిర్ధారించారు.

జయలలిత మరణం తరువాత అన్నాడీఎంకే వర్గాలుగా చీలిపోయిన తరుణంలో ఆర్కేనగర్ ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో చీలిక వర్గాలన్నీ పోటీకి దిగి రెండాకుల గుర్తు తమదంటే తమదని వాదించుకున్నాయి. దీంతో అన్నాడీఎంకే, రెండాకుల చిహ్నం ఎవరికీ దక్కకుండా ఎన్నికల కమిషన్ వాటిపై తాత్కాలిక నిషేధం విధించింది. దీంతో తలా ఒక పార్టీని పెట్టుకుని, స్వతంత్ర అభ్యర్థులుగా తలా ఒక చిహ్నాన్ని పొందారు. అయితే రెండాకుల గుర్తు లేకుండా ప్రజలను ఆకర్షించడం అసాధ్యమనే సత్యాన్ని చీలికవర్గ నేతలంతా తెలుసుకున్నారు. పార్టీ సభ్యుల సంతకాల సేకరణతో సంఖ్యా బలం నిరూపించుకోవడం ద్వారా రెండాకుల చిహ్నం కోసం పోటీపడడం ప్రారంభించారు. అయితే, రూ.50 కోట్ల లంచం ఇచ్చి ప్రధాన ఎన్నికల కమిషన్ కార్యాలయ అధికారులను లోబరుచుకోవడం ద్వారా రెండాకుల చిహ్నాన్ని దక్కించుకోవాలని దినకరన్ ప్రయత్నించారు. ఈ వ్యవహారంలో బెంగళూరుకు చెందిన హవాలా బ్రోకర్ సుఖేష్ చంద్రశేఖర్ సహాయాన్ని ఆశ్రయించారు. ఈ లావాదేవీలు జరుగుతున్న తరుణంలో బ్రోకర్ సుఖేష్ ఢిల్లీ పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిచ్చిన వాంగ్మూలంతో దినకరన్‌ను సైతం అరెస్ట్ చేశారు. కొన్ని నెలలు ఢిల్లీ తీహార్ జైల్లో ఉన్న దినకరన్ బెయిల్‌పై బయటకు వచ్చారు.

సాక్ష్యాధారాల సేకరణ

బ్రోకర్ సుఖేష్‌కు తనకు సంబంధం లేదని దినకరన్ బుకాయించడంతో పోలీసులు బలమైన సాక్ష్యాధారాలను సేకరించేపనిలో పడ్డారు.

ఒక టీవీ చానల్‌కు దినకరన్ ఇచ్చిన ఇంటర్వ్యూ వీడియోను సంపాదించి దినకరన్ గొంతును నిర్ధారించుకున్నారు. ముడుపుల వ్యవహారంలో హవాలా బ్రోకర్ సుకేష్, దినకరన్ మధ్య సాగిన సెల్‌ఫోన్ సంభాషణలను పోల్చిచూస్తూ జరిపిన స్వరపరీక్షలో ఈ గొంతు దినకరన్‌దేనని నిర్ధారణ అయినట్లు ఢిల్లీ పోలీసులు శనివారం ప్రకటించారు.

## ట్రంప్ ఒక పిచ్చోడు



హవానా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక పిచ్చివాడని.. క్యూబా విప్లవనాయకుడు, ఆధునిక కమ్యూనిస్ట్ నేత చెగువేరా కుమార్తె.. ఎలీదా గువేరా నిప్పు లు చెరిగారు. డొనాల్డ్ ట్రంప్ పిచ్చితనం వల్ల ప్రపంచం ప్రమాదంలో పడిందని అన్నారు. ట్రంప్ చర్యల వల్ల మానవత్వం మంటగలిసే ప్రమాదముందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 57 ఏళ్ల ఎలీదా గువేరా క్యూబా రాజధాని హవానాలో ది వీక్ పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో ఆమె ట్రంప్ వ్యవహార శైలిని తీవ్రంగా విమర్శించారు.

ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు, అతని వ్యవహార శైలిపై ప్రపంచమంతా స్పందించాల్సిన అవసరముంది. ఎందుకంటే ట్రంప్ తనకున్న పిచ్చితనంతో మొత్తం భూగోళాన్నే సమూలంగా నాశనం చేసే ప్రమాదముంది. ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రపంచదేశాలన్నీ మేల్కోవాలి, సమయం పెద్దగా లేదు.. అందరూ కలిసికట్టుగా ట్రంప్‌ను నిలువరించాలని ప్రపంచానికి ఆమె సూచించారు.

## చైనా సరిహద్దుల్లో నిర్మల సీతారామన్ సంచలనం

నాథులా పాస్ : రక్షణ మంత్రిణి నిర్మల సీతారామన్ భారత్-చైనా సరిహద్దుల్లోని నాథులా పాస్ సందర్శన సమయంలో శనివారం సంచలనం నమోదైంది. ఆమె చైనా సైనికులతో సంభాషించారు. చైనా సైనికులు తమను పరిచయం చేసుకుని, తమ పేర్లు, తమ విధుల వివరాలు ఆమెకు తెలిపారు. వారికి ఆమె నమస్తే అని అభివాదం చేశారు. వారి చేత కూడా నమస్తే అని చెప్పించారు. నమస్తే అంటే మిమ్మల్ని కలుసుకోవడం సంతోషంగా ఉందని అర్థమని వివరించారు. చైనాలో నమస్తే అని చెప్పడం ఎలా? అని అడిగారు.

ఆమెతో సుమారు ముగ్గురు చైనా సైనికులు మాట్లాడారు. ఓ సైనికుడు తన పేరు గువోవాంగ్ పేచి అని చెప్పాడు. గువోవాంగ్ అంటే రాజు అని వివరించాడు.

అంతకుముందు నిర్మల సీతారామన్ ఓ ఫొటోను ట్వీట్ చేశారు. సరిహద్దుల ఆవలి నుంచి చైనా సైనికులు ఆమెను చూస్తూ, కెమెరాతో ఫొటో తీస్తుండటాన్ని ఆమె గమనించి, వారివైపు చూస్తూ, నవ్వుతూ, చేయి ఊపుతూ పలుకరించారు. ఆమెతోపాటు ఉన్న అధికారులు, సైనికులు కూడా చిరునవ్వులు చిందించారు. ఈ ఫొటోలో చైనా సైనికులు కనిపించలేదు. అనంతరం చైనా సైనికులతో తాను మాట్లాడుతున్నట్లు కనిపిస్తున్న వీడియోను కూడా ట్వీట్ చేశారు.

భారతదేశం-చైనా సరిహద్దుల్లోని నాథు లా పాస్‌లో శనివారం నిర్మల సీతారామన్ పర్యటించారు. భారత సైన్యం, ఇండో టిబెటన్ పోలీస్ ఫోర్స్ సిబ్బందితో ఆమె మాట్లాడారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం వారికి స్వీట్లు బహూకరించారు.

## ధరల పెరుగుదలకు నిరసనగా రోడ్డుపైనే వంటావార్పు

బెంగళూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శనివారం ఇక్కడ మౌర్య కూడలిలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విభిన్నంగా నిరసనలు తెలిపారు. రోడ్డుపైనే వంటావార్పు చేసి ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు బసవనగౌడ బాదర్లి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరుగుతున్న ధరల్ని నియంత్రించడంలో కేంద్రం విఫలమవుతోందని మండిపడ్డారు. గత యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గ్యాస్ రూ.392, లీటరు పెట్రోల్ రూ.60 ఉండగా ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో గ్యాస్ ధర రూ.784, పెట్రోల్ రూ.73కు పెరిగాయని గుర్తుచేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను సంపూర్ణంగా నాశనం చేశారని ఆరోపించారు.

## కవి సమయం

### ‘జీవన ప్రయాణం’

కలసి మెలసి మెలుగుదాం
చేయి చేయి కలుపుదాం
కలుపుగోరు జీవితాలు గడుపుదాం.
అన్ని వున్న భారతావనిలో...
పుణ్యమైన పుడమిన పుట్టినాం;
శ్రమ జీవన సాధనలో...
కలిమి గలిగి యెదుగుదాం.
కరువు పెరిగి బుట్టిన
బరువు బుట్ట యెలాన?
ధరలు అదుపు చేయాలోయ్
పాలన అని పించాలోయ్
మాటలతో కోటలు కావు
గాంధీబాబు చెప్పిందినవోయ్;
పల్లె, పేట పాటులతో...
నిండివున్న నవ్వులతో...
నిక్కచ్చి స్వరాజ్య మోనోయ్

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512


## పంచాంగం

మాసం : అశ్వీయుజ ; తిథి : చవితి సా. 5.20
కృత్తిక సా. 5.46 వ.ఉ. 6.28ల 7.58ల

సోమవారం 09-10-2017

**మేషం** : ప్రియతములతో విరామ కాలక్షేపాలతో పాల్గొంటారు. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. ఇంటా బయటా సమస్యలు తలెత్తినా తెలివితో పరిష్కరిస్తారు. రవాణా వ్యవ హారాల్లో ఆచితూచి వ్యవహరించండి. **వృషభం** : విదేశీ యత్నాలలో కొన్ని అవాంతరాలు ఎదురైనా విజయం సాధిస్తారు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది. సోదరీ, సోదరులతో కలహాలు తలెత్తుతాయి. **మిథునం** :రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులను ఎదుర్కొంటారు. డాక్టర్లు అరుదైన శస్త్రచికిత్సలను సమర్థంగా పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. పెద్దల ఆరోగ్యములో మెళకువ అవసరం. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసు కుంటారు. **కర్కాటకం** : రాజకీయ నాయకులకు మంచి పేరు, ఖ్యాతి లభి స్తుంది. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. స్త్రీలకు తలపెట్టిన పనిలో ఆటంకాలను ఎదుర్కొంటారు. అనవసరపు సంభాషణ వల్ల సహోద్యోగులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రముఖుల కలయికతో పనులు పూర్తవుతాయి. **సింహం** : ఇతరులను ధనసహాయం అడగటానికి అభిజాత్యం అడ్డువస్తుంది. వృత్తుల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. షాపు గుమాస్తాలు, అకౌంట్లకు ఒత్తిడి, పనిభారం అధికం. **కన్య** : బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కుటుంబీకుల కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. పోస్టల్, టెలిగ్రాఫ్, కొరియల్ రంగాలవారికి శ్రమాధిక్యత. జూదాల్లో ధననష్టం, చికాకులు ఎదుర్కొంటారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం ఆలోచన విరమించుకోవడం మంచిది. **తుల** : చిన్ననాటి వ్యక్తుల కలయిక సంతోషం కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల పనివారికి ఒత్తిడి, చికాకులు వంటివి అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునః ప్రారం భించేందుకు చేయు యత్నాలు కలిసివస్తాయి. కోర్టు వ్యవహారాలు అను కూలిస్తాయి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** :ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంహంలో చికాకులు తొలగిపోయి మానసిక ప్రశాంతత నెలకొంటుంది. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. రాజకీయ నాయకులకు ఊహించని మార్పులు చోటుచేసుకుంటాయి. **ధనుస్సు** : ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కివస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంటుంది. విద్యార్థులకు తోటివారి కారణంగా చికాకులు తప్పవు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పోటీతత్వము పెరుగుతుంది. **మకరం** : ఆదాయ వ్యయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. మీ మాటే నెగ్గాలనే పట్టుదల మంచిది కాదు. స్త్రీలకు ఆరోగ్యంలో చిన్న చిన్న చికాకులు తలతెత్తగలవు. జాగ్రత్తలు అవసరం. బ్యాంకు వ్యవహారాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ సంస్థల్లోని వారు తోటి వారితో స్నేహ భావంతో సంచరిస్తారు. **కుంభం** :మీ శ్రీమతి వైఖరిలో మార్పు సంతోషం కలిగిస్తుంది. ఆత్మీయుల రాకతో గృహం కళకళ లాడు తుంది. ప్రయాణాల్లో ఊహించని చికాకులను ఎదురవుతాయి. నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. కొబ్బరి పండ్ల పూల వ్యాపారులకు కలిసి రాగలదు. **మీనం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. రావలసినధనం అనుకోకుండా చేతి కందుతుంది. విద్యార్థులు అనవసర భయాందోళనలు విడనాడి శ్రమించినట్లైతే జయం పొందగలరు.

# మహిమాన్వితం... శివగంగ ఆలయం



## సంకీర్తన


పద్మాకారంలో ఆలయం. కింద గంగమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాద్భుతమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ.. భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. కాక తీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడే స్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తే శ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమృతే శ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్ట కామే శ్వరుడు, శ్రీముకే శ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణి కర్ణికే శ్వరుడు, శ్రీమహా నందీశ్వరుడు, శ్రీఅమరావతీ శ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆల యాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చులతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అద్భుతంగా నిర్మించారు.ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విష్ణు భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది.

1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.



# ప్రజాసేవల్లోనే ఆనందం ఉంది

## - నగర కార్యదర్శి కె గోపాల్‌రెడ్డి



విశాఖపట్నం: ప్రజాసేవల్లోనే ఆనందం ఉంది అని నగర కార్యదర్శి కె గోపాల్‌రెడ్డి అన్నారు. రైల్వే న్యూ కాలనీలో లైటింగ్ అండ్ సౌండ్స్ డెకరేటర్స్ ఓనర్స్, వర్కర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి ఉత్సవాలు ఆదివారం ముగింపు సందర్భంగా కోలాటం ఆడిన మహిళలకు పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్టు ముక్కలు, నగదును గోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల నుంచి వారంలో ఒకరోజు 31వ వార్డులో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. సేవా కార్యక్రమాలు చేయడంలో చాలా ఆనందం కలుగుతుందని అన్నారు. ఇప్పటికే ఈ వార్డులో అనేక సేవా కార్యక్రమాలు చేశామని వార్డులోని ప్రతి ప్రాంతంలో కూడా సేవా కార్యక్రమాలతో స్థానిక సమస్యలను కూడా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. వార్డులోని ప్రభుత్వ పథకాలు అందని నిరుపేదలను గుర్తించి వారికి అధికారుల ద్వారా లబ్ధి చేకూరేవిధంగా ప్రయత్నిస్తానని అన్నారు. కార్యక్రమంలో వైజాగ్ సౌండ్స్ అండ్ లైటింగ్ డెకరేటర్స్ వ్యవస్థాపకుడు దువ్వి కాశీప్రసాద్, ఉత్సవ నిర్వాహకులు దుంపా గురూజీ రెడ్డి, బీశెట్టి శేఖర్, పాండరంగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కులపతి అడివి బాపిరాజు 123 వ జయంతి వేడుకలు



విశాఖపట్నం : ప్రముఖ నవలా రచయిత, చిత్రకారుడు, ప్రిన్సిపాల్, న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు కులపతి అడివి బాపిరాజు 123 వ జయంతి వేడుకలు బీచ్ రోడ్ లో అడివిబాపిరాజు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ సన్ మూర్తి బీచ్ రోడ్ లో విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సన్ మూర్తి మాట్లాడుతూ అడివిబాపిరాజు తెలుగు కవులలో ప్రముఖులని, ఆంధ్ర విశ్వకళాపరిషత్ నిర్వహించిన పోటీల్లో కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ తో పోటీ పడి ప్రథమ స్థానం లో నిలిచారన్నారు. ఆయన రచించిన హిమబిందు, నారాయణరావు, గోనగన్నారెడ్డి, మధురవాణి, కోణంగి వంటి అనేక నవలలు తెలుగు సాహితీ ప్రపంచం లో మైలురాళ్ళని అన్నారు. ప్రభుత్వం ఆయనను సరైన రీతిలో గుర్తించాలని అన్నారు. ఆయన పేరిట గ్రంధాలయం, వృద్ధుల ఆశ్రమము నెలాకొల్పేందుకు ప్రభుత్వం సహకరించాలని గతంలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి స్వర్గీయ కామర్సు భాస్కరకరావు కోరినప్పటికీ అయన ఆశయం నెరవేరలేదన్నారు. ఇప్పటికీనా ప్రభుత్వం తగు స్థలం కేటాయించి అయన ఆశయం నెరవేరేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అవర్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి నాగరాజు, మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి శ్యాంప్రసాద్, టాక్స్ కన్సల్టెంట్ తిలక్ పట్నాయక్, రామచంద్ర రావు, వెంకట్, కనకరాజు, ఈశ్వరరావు, అప్పారావు తదితరులు నివాళ్లు అర్పించారు.

# జ్వర పంజా!



విజయవాడ : జిల్లాపై జ్వర పంజా విసిరింది. డెంగీ, మలేరియాతో జనం మంచం పట్టారు. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే పలువురు మృత్యువాత పడ్డారు. తాజాగా డి.హీరేహాళ్ మండలం మడేనహళ్లి గ్రామంలో తీవ్ర జ్వరంతో నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురు డెంగీ లక్షణాలతో బళ్లారిలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకేరోజు నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గ్రామానికి చెందిన పరశురామ్ (8), నవీన్ (5 నెలలు), ఓబుళస్వామి (6) మూడు రోజుల నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న పరశప్ప, వంద్రప్ప (52), నరసింహులు, హనుమంతులను బళ్లారి ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యలోనే వంద్రప్ప మృతి చెందాడు. మిగతా వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ముగ్గరికీ డెంగీ లక్షణాలున్నాయని, ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గిందని అక్కడి వె%ద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. ఓ చిన్నారి పరిస్థితి విషమంగా మారడంతో సాయంత్రం హుటాహుటిన బెంగళూరుకు తరలించారు. చిన్నారులు కూడా డెంగీ లక్షణాలతోనే మృతి చెందినట్లు గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన...అమ్మకాలు

## ప్రత్యేక ఆకర్షణగా ఫ్యాషన్ షో...సాంస్కృతిక కార్యక్రమాలు

కాకినాడ : జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన... అమ్మకాలు నేడు రాష్ట్ర చేనేత జౌళిశాఖ మంత్రి కింజరపు అచ్చెంనాయుడు ప్రారంభింస్తారని చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ మురళీ కృష్ణ పేర్కొన్నారు.స్థానిక ఎస్.ఆర్.ఎం.టి ఫంక్షన్ హాలు-1ఎసిహాలులో ఆదివారం పాత్రికేయులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంప్రదాయాన్ని ఆధునిక జీవనశైలి ప్రతిబింబించే చల్లని,సౌకర్య వంతమైన వస్త్రాలు అందుబాటుధరలలో అభ్యమవుతాయన్నారు.రాష్ట్రంలోనే ప్రధమంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో రాష్ట్ర నలుమూలలనుండే కాక తెలంగాణా రాష్ట్రం నుండి ప్రాచుర్యం పొందిన చేనేత వస్త్రాలు అందుబాటులో ఉంటాయన్నారు.కావున ప్రతిఒక్కరు చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేనేతకు చేయూత నివ్వాలన్నారు.డిప్యూటీ డైరెక్టర్ మైనూర నాగేశ్వరరావు మట్లాడుతశీ ప్రదర్శనలో వెంకటగిరి,ధర్మవరం ,పొందూరు,ఉప్పాడ కడప వివిధ ప్రాంతాల నుండి చేనేత వస్త్రాలు అందుబాటులో ఉంటాయన్నారు.ముఖ్య ఆకర్షణీయంగా ఫ్యాషన్‌షో నిర్వమించడం జరుగుతుందన్నారు.ఈ షోలో ఆయా జిల్లాలకు సంబంధించిన వస్త్రాలు ధరించి షో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆర్‌డిడి నాగలక్ష్మి మాట్లాడుతూమగువలు మెచ్చే అన్ని రకాల వస్త్రాలు ఈ ప్రదర్శలో లభిస్తాయని ప్రతి ఒక్కరూ ఈ ప్రదర్శనను తిలకించి చేనేత వస్త్రాలు కొనుగోలు చేయాలన్నారు.ఎడి రామకృష్ణ మాట్లాడుతూ చేనేత విశిష్టతను ప్రాచుర్యాన్ని ప్రతిబింబించేవిధంగా చేనేత వస్త్రాలు ఉంటాయని, భారత దేశ సాంప్రదాయం, సాంస్కృతి కట్టు ,వ్యవహారశైలిని తెలియజేసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈనెల23వరకుఉదయం11గం నుండిరాత్రి9గం వరకు అమ్మకాలు జరుగుతాయన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేటినుండి జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన

కాకినాడ: రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన సోమవారం (9) నుండి 23వ తేదీవరకు స్థానిక ఎస్ఆర్ఎమ్‌టి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు చేనేత మరియు జౌళి శాఖ అమరావతి జాయంట్ డైరెక్టర్ ఎ. మురళీకృష్ణ చెప్పారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్ఆర్ఎమ్‌టి ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఎమ్. నాగేశ్వరరావు రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగలక్ష్మి (రాజమండ్రి), అసిస్టెంట్ డైరెక్టర్ ఆనంద్‌తో కలిసి ప్రదర్శన వివరాలను పాత్రికేయులకు మురళీ కృష్ణ వివరించారు. ఈ ప్రదర్శనలో సుమారు 70 స్టాల్స్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోనే 13 జిల్లాలతోపాటు తెలంగాణ, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, అస్సాం, తమిళనాడు, ఒరిస్సా, జమ్ముకాశ్మీర్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, గుజరాత్, పాండిచ్చేరి, హర్యానా, బీహార్ రాష్ట్రాలనుండి వస్త్ర కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొని ఉత్పత్తిరేట్లకే వినియోగదారులకు తమ ఉత్పత్తులను అమ్మకాలు నిర్వహిస్తారని దళారీవ్యవస్థ సమస్య ఉండదన్నారు. 15రోజులపాటు నిర్వహించనున్న జాతీయ చేనేత వస్త్ర కళా ప్రదర్శనలో ప్రతీరోజు సాయంత్రం 6 నుండి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తొలిరోజు సాయంత్రం ఈ ప్రదర్శనలను రాష్ట్ర మంత్రివర్యులు కింజరపు అచ్చెంనాయుడు ప్రారంభించగా గౌరవ అతిధులుగా మంత్రివర్యులు నిమ్మకాయల చినరాజప్ప, కళావెంకట్రావు, యనమల రామకృష్ణుడు, లెజిస్లేటీవ్ కౌన్సిల్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, శాసన సభ్యులు కొండబాబు, పిల్లి అనంతలక్ష్మి, ఎం.పి. తోటనరసింహంతోపాటు జిల్లాలోఉన్న అందరు శాసన సభ్యులు, మండలి సభ్యులు, నగరమేయర్ సుంకర పావని పలువరు ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండియా హ్యాండ్‌లూమ్ బ్రాండ్, హ్యాండ్‌లూమ్ మార్క్, సిల్క్ మార్క్ కార్పొరేషన్‌లకు చెందిన ఉత్పత్తులుకూడా ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేస్తున్నామని సుమారు 3కోట్ల అమ్మకాలు జరుగుతాయన్న అంచనా వేస్తున్నామని చెప్పారు. 9వతేదీ మరియు 15వ తేదీ సాయంత్రం 6గం॥ నుండి చేనేత ఫ్యాషన్‌షో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమాని ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. ఈ ప్రదర్శనలో చేనేత వస్త్ర కళా వైభవమ్, నాటి ఆధునిక డిజైన్‌లు అందుబాటు ధరలలో ఉంటుందని చెప్పారు.

# వసతి గృహాల్లో సొత్తు అపహరిస్తున్న నిందితుడి అరెస్టు

అమీర్‌పేట : అనుమానం రాకుండా వసతి గృహాల్లోకి చొరబడతాడు.. ఎవరైనా అడిగితే పాత పరుపులు కొనేందుకని బుకాయిస్తాడు. చేతివాటం చూపుతూ హాస్టల్ గదుల్లోని ల్యాప్‌టాప్‌లు, చరవాణులు చోరీ చేసి జారుకుంటాడు. పేరుమోసిన నిందితుడు సయ్యద్ రవూఫ్ పాషా చోరీ విధానం ఇది. గతంలో జైలుకు వెళ్లివచ్చినా, పీడీ చట్టం ప్రయోగించినా పద్ధతి మార్చుకోకుండా పదేపదే చోరీలకు పాల్పడుతూ తాజాగా ఎస్సార్‌నగర్ పోలీసులకు చిక్కాడు. ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పశ్చిమ మండలం డీసీపీ ఎ.వెంకటేశ్వర్‌రావు, పంజాగుట్ట ఏసీపీ ఎం.వెంకటేశ్వర్లు వివరాలను వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలోని భూత్పూర్ మండలం, తాడిపత్రి గ్రామానికి చెందిన సయ్యద్ రవూఫ్ పాషా(28) నగరంలోని కిషన్‌బాగ్ ప్రాంతంలో ఉంటూ గత కొన్నేళ్లుగా చోరీలకు పాల్పడుతున్నాడు. నగరంలో ప్రైవేటు వసతి గృహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తిరుగుతూ ఎవరూ లేని సమయం చూసి లోనికి ప్రవేశించేవాడు. అనుమానం వచ్చి ఎవరైనా ఆపితే పాత పరుపులు కొనేందుకు వచ్చానని, లేదా పరియస్థుల కోసం వచ్చానని నమ్మబలికేవాడు. గదుల్లోని ల్యాప్‌టాప్‌లు, చరవాణులను తీసుకుని ఉడాయించేవాడు. ఎస్సార్‌నగర్, పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో చోరీలకు పాల్పడిన నిందితుణ్ని అరెస్టు చేసి 3 ల్యాప్‌టాప్‌లు, 15 చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుణ్ని పట్టుకున్న డీఐ పి.సతీష్, డీఎస్సై జి.శ్రీనివాస్, ఇతర సిబ్బందిని డీసీపీ అభినందించారు.

# జి.వి.ఎం.సి.కి చెందిన పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్‌కు వాటర్ ప్లాంట్ వితరణ



భీమునిపట్నం : భీమునిపట్నం జివిఎంసికి చెందిన పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్‌కు భీమిలికి చెందిన కట్టమూరి లక్ష్మీకాంతం ఉరఫ్ ఆనందం జ్ఞాపకార్థం ఆయన భార్యా సావిత్రి కుమారులు కలిసి సుమారు 75 వేల విలువచేసే యూనిట్‌తోపాటు 200 లీటర్లు పట్టె వాటర్ ట్యాంక్‌ను అందచేశారు. వాటిని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సిదార్థకుమార్, కె. పోతన్నశెట్టి, స్వామీజి స్కూల్ హెచ్‌ఎం సింహాచలం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొండా నర్సింహమూర్తి భీమిలి టిడిపి టౌన్ అధ్యక్షులు గంటా నూకరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భీమిలి జోన్ సిటీప్లానర్ ఉమామహేశ్రావు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, భీమిలి వాకరస్ క్లబ్ అధ్యక్షులు కె. మల్లిఖార్జునరావు, మైలపల్లి లక్ష్మణరావు, మున్సిపల్ హైస్కూల్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెదనాగమయ్య పాలెంలో

## రొయ్యలచెరువులు నిలిపివేయాలంటూ ఆందోళన



భీమునిపట్నం : మండల పెదనాగమయ్య పాలెం గ్రామస్తులు రొయ్యలచెరువులు నిలిపివేయాలంటూ భీమిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. పెదనాగమయ్య పాలెం గ్రామంలో బే ఆఫ్ బెంగాల్ స్థలంలో ఉన్న ఐదుచెరువుల వలన భూగర్భ జలాలు కలుషితమై పోతున్నాయని, చెరువులలో వాడుతున్న రసాయనాల వల్ల ప్రజలు వ్యాధుల బారినపడుతున్నారని, భీమవరంకుచెందిన కృష్ణంరాజు అనే వ్యక్తి అప్పటి తహశీల్దారు బిటి రామారావు హయాంలో ఈ చెరువులు ఏర్పడ్డాయని గ్రామస్తులు వెళ్ళి అడుగుగా ఈ భూములు కొనుగోలుచేశామని దురుసుగా మాట్లాడారని గ్రామస్తులు అన్నారు. ఈ విషయంపై మండల డిటికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో గరికిన లక్ష్మణ, నూకరాజు, తోటచిన్న, ఎల్లాజి తదితరులు ఉన్నారు.

## విద్యుత్తు అక్రమాలపై తనిఖీలు

విజయవాడ : గృహ విద్యుత్తు అక్రమాలపై డిస్కం అధికారులు పోల్ టు పోల్ తనిఖీలు నిర్వహించారు. నాయుడుపేట డీఈ ఆదిశేషయ్య, నెల్లూరు డీపీఈ డీఈ రమేష్ నేతృత్వాన ముగ్గురు ఏడీఈలు, 10 మంది ఏఈలు, 16 మంది ఎల్‌ఐలు మొత్తం 38 బృందాలుగా ఏర్పడి మండలంలోని విస్తృత తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా 6 చౌర్యం కేసులు, 3 మాల్‌ప్రాక్టిస్, 63 చోట్ల అనధికారిక అదనపు భారాన్ని వినియోగిస్తున్నట్లు గుర్తించినట్లు స్థానిక ఏఈ ఓంకార్ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ. 97 వేలు అపరాధంగా డిస్కంకు వసూలు కానున్నట్లు వివరించారు.

# జిఎస్‌టి రాయతీవల్ల సామాన్యులకు ఊరట : కార్పొరేటర్ లక్ష్మిప్రశన్న

కాకినాడ : గూడ్స్ సర్వీస్ ట్యాక్స్‌లో వివిధ వస్తువులకు మరియు ఆహార పదార్థాలకు భారీగా పన్నురాయితీ ఇవ్వడంవల్ల సామాన్యులకు ఊరట కలిగిందని కాకినాడ మున్సిపల్ కార్పొరేటర్ శ్రీమతి సాలగ్రామ లక్ష్మిప్రశన్న అన్నారు. రోటరీ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వృత్తి మాసోత్సవాలను స్థానిక రోటరీ హాల్‌లో లక్ష్మిప్రసన్న లాంఛనంగా ప్రారంభించి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఇటీవల జరిగిన జిఎస్‌టి సమావేశంలో సుమారు 60 విభాగాలకు పన్నురాయితీ భారీగా ప్రకటించడం వల్ల నిత్యం కొనుగోలుచేసే సామాన్యులకు చాలా ప్రయోజనం చేకూరిందని ఆమెఅన్నారు. వస్త్రాలు తినుబండారాలు, హొటల్స్ వంటి ప్రధాన విభాగాలలో పన్ను రాయితీ ప్రకటించడంవల్ల సామాన్యులకు పెద్దమేలుచేసారని ప్రధాని మోడీ ఆర్థికమంది జైట్లీలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి చేస్తున్న ప్రయోజనాలు సత్‌ఫలితాలు ఇస్తున్నాయని అదేవిధంగా దేశ అంతర్గత ఆర్థిక వ్యవస్థను గాడిలోపెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాలు విజయవంతం అయితే సామాన్యులకు భారీగా లబ్ధి చేకూరే అవకాశం ఉదంన్నారు. కాకినాడవంటి పట్టణాన్ని స్మార్ట్‌సిటీగా ఎంపిక చేయడంలో కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఈ నగరం గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధే ఉదాహరణగా ఆమె ప్రస్తావించారు. కార్పొరేషన్ మరియు స్మార్ట్‌సిటీల అభివృద్ధిలో స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వామ్యం ఉన్ననాడు ప్రజలకు మరింత లాభం చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తంచేసారు.

రోటరీ స్మార్ట్‌సిటీ అధ్యక్షులు వాకచర్లరవి మాట్లాడుతూ వృత్తి మాసోత్సవాల సందర్భంగా వంశీ ఆర్ట్ స్కూల్ సౌజన్యంతో విద్యార్థులకు చిత్రలేఖ పోటీలు నిర్వహిస్తామని, విద్యార్థులలో సేవా భావం పెంపొందించడానికి ఇంటరాక్ట్ క్లబ్‌లను స్థానిక సాలిపేట మున్సిపల్ గరల్స్ హైస్కూల్ మరియు కాకినాడ పబ్లిక్ స్కూల్‌లో త్వరలో ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. రోటరీ ఫౌండేషన్‌కు క్లబ్‌నుండి గవర్నర్‌కు చెక్‌రూపంలో విరాళాన్ని అందజేశామని చెప్పారు.

జెజె డెంటల్ క్లీనిక్ భాగస్వామి డా. రఘురామ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం డిసెంబర్‌నుండి ఒక సంవత్సరంపాటు ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా దంత వైద్యసేవలు, పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఆర్థికంగా వెనుకబడివున్న విద్యార్థులకు ఉచితంగా సర్జరీలను నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి కురెళ్ళ సూర్యనారాయణ సభ్యులు పలువురు పాల్గొన్నారు.


# బ్యాటరీ పేలడంతో విద్యుత్తుపైనే క్రయవిక్రయాలు

## తరచూ అవాంతరాలతో రిజిస్ట్రేషన్ సేవలకు ఇబ్బందులు


పాలమూరు : జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయాలతో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేసిన బ్యాటరీలు పని చేయకపోవడంతో రిజిస్ట్రేషన్లలో ఆలస్యం నెలకొంది. వారం క్రితం అకస్మాత్తుగా బ్యాటరీ పేలిపోవడంతో అంతర్జాల వ్యవస్థతోపాటు సాంకేతిక సేవలు తాత్కాలికంగా నిలిచి పోయాయి. మిగతా బ్యాటరీలు సరిగా పని చేయడం లేదు. దీంతో ప్రస్తుతం విద్యుత్తుపైనే ఆధారపడి పని చేస్తున్నారు. కాని ఇటీవల వర్షాలతో తరచూ విద్యుత్తు అంతరాయాలు నెలకొనడంతో సేవలకు తీరని అంతరాయం కలుగుతుంది. ప్రతి పదిహేను రోజులకోసారి బ్యాటరీలను పర్యవేక్షిస్తూ అందులో నీరు అయిపోతే వాటికి నీటిని వేసి మట్టాలను సరి చేయాల్సి ఉంటుంది. ఇలా ఎప్పటికప్పుడు బ్యాటరీలను నిరంతరం గమనిస్తూ ఉండాలి. కాని కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆ బ్యాటరీల పర్యవేక్షణ లేకపోవడంతో అందులో ఉన్న నీటి మట్టాలు తగ్గి భారం ఎక్కువై అవి తట్టుకోలేక పేలిపోతున్నాయి. అందులో మొత్తం 20 బ్యాటరీలు ఉన్నాయి. వీటిని 2013లో నూతనంగా కార్యాలయం లో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇవి కంప్యూటర్లకు, స్కానర్లకు, ఇతర సాంకేతిక సేవలను అందిస్తున్నాయి. ఈ కార్యాలయంలోనే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉంది. ఆయా విభాగాలలో 25 మంది అధికారులు, సిబ్బంది పని చేస్తూ ఉంటారు. నిత్యం భూములకు సంబంధించిన, ఆస్తిపాస్తులకు సంబంధించిన వాటిని రిజిస్ట్రేషన్లను చేస్తూ కొనుగోలుదారులకు, అమ్మకందారులకు సేవలను అందిస్తోంది.

జిల్లా స్టాంపులు, రిజిస్ట్రార్ కార్యాలయంలో బ్యాటరీలు పని చేయకపోవడంతో పూర్తిస్థాయి సేవలు అందడం లేదు. విద్యుత్తు ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. క్రయ విక్రయదారుల వివరాలను అంతర్జాలంలో నమోదు చేసే సమయంలో విద్యుత్తు పోతే మళ్లీ మొదటి నుంచి పని చేయాల్సి ఉంటుంది. అమ్మకందారులు, కొనుగోలుదారుల ఫొటోలు స్కానింగ్ చేయడంతోపాటు సాక్ష్యుల వివరాలను, వారి చేతి వేళ్ల ముద్రలు, కంటి ఐరిస్, ఆధార్ కార్డులు, ఇతర గుర్తింపు కార్డులను స్కానింగ్ చేయాల్సి ఉంటుంది. అందరి సమాచారాన్ని అంతర్జాలంలో నిక్షేపించడానికి అరగంట కన్నా ఎక్కువగానే సమయం పడుతుంది. కాని ఆ సమయంలో విద్యుత్ పోతే మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సిందే. ఈ విధానం వల్ల సిబ్బందితో పాటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జ్యూూ మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పు డు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...



**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.




**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్షన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.




# బ్లాక్ హెడ్స్ నుంచి రక్షణ



చర్మంలో జీవక్రియలు సక్రమంగా జరగడానికి వీలుగా సెబాషియస్ గ్రంథి నూనె పదార్థాన్ని విడుదల చేస్తుంది. ఈ నూనె ఉత్పత్తి ఎక్కువైనప్పుడు దానికి చర్మంలోని మలిన పదార్థాలు కూడా తోడయి బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్‌గా ఏర్పడతాయి. ముఖం మీద చిన్న చిన్న నల్లటి మచ్చలు..ఇవంటే అమ్మాయిలకే కాదు, అబ్బాయిలకు కూడా హడలే. ఇది ముఖాలను అందవిహీనంగా చేయటమే కాదు..కొన్ని సార్లు మానసికంగా కూడా క్రుంగదీస్తాయి. వీటినే బ్లాక్ హెడ్స్ అంటుంటారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే, ఈ బ్లాక్ హెడ్స్‌ను నివారించడంలో పెద్ద కష్టమైన పనేమి కాదు. బ్లాక్ హెడ్స్ అంటే? మన చర్మం క్రింద సెబాసియస్ గ్లాండ్స్ ఉంటాయి. యుక్త వయస్సులో ఈ గ్లాండ్స్ చురుకుగా పనిచేస్తాయి. సెబమ్ అనే పదార్థాన్ని ఉత్పత్తి చేస్తాయి. దీని వల్ల చర్మంపై ఎర్రగా లేదా నల్లగా ఉండే పింపుల్స్ ఏర్పడతాయి. నల్లగా ఉండే పింపుల్స్‌ను బ్లాక్ హెడ్స్ అంటారు.

**ఇవి మామూలు పింపుల్స్ కన్నా పెద్దగా ఉంటాయి. ముఖంలో బ్లాక్ హెడ్స్ తొలగించేకారణాలేమిటి?**

మన చర్మానికి అవసరమైన పోషక పదార్థాలను అందచేసే క్రమంలో రక్తం నుంచి అదనంగా ఉండే నూనె పదార్థాలు, సెబమ్ మరికొన్ని రసాయన పదార్థాలు వెలువడతాయి. ఇవి చర్మ రంధ్రల నుంచి బయటకు వస్తాయి. బటయ ఉండే దుమ్ము, ధూళి కూడా ఇవి ఏర్పడటంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఇవి ఎక్కువగా ఉండటం వల్ల బ్యాక్టీరియా చేరుతుంది. ఆయిలీ స్కిన్ ఉన్నవారికి ఈ సమస్య మరింతగా ఉంటుంది.

**వాయుకాలుష్యం**

చర్మంలో బ్లాక్‌హెడ్స్ ఏర్పడడానికి దుమ్ముకూడా ఒక కారణం. చర్మంలో పేరుకున్న దుమ్ము కారణంగా బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీనికి నూనెకూడా జత కావడంతో బ్లాక్‌హెడ్స్ ఏర్పడతాయి. బ్లాక్‌హెడ్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ గిల్లకూడదు. దీనివల్ల పరిస్థితి మరింత విషమిస్తుంది. గిల్లడం వల్ల చర్మంపై ఉన్న బ్యాక్టీరియా చర్మంలోపలికి చొచ్చుకుపోయి మరింత హాని చేస్తుంది.

**ముల్లంగి విత్తనాలతో**

ముఖం-ముక్కు మీద బ్లాక్ హెడ్స్ నివారించే చిట్కాలు ముల్లంగి విత్తనాలను పేస్ట్‌లాచేసుకుని దాన్ని నీళ్లతో కలిపి ముఖానికి రాసుకోవాలి. 15 నిమిషాలపాటు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. మూడు నాలుగు కప్పుల నీటిని వేడిచేసి వాటికి రెండు టీ స్పూన్ల సోడా బైకార్బోనేట్ కలపాలి. ఓ టవల్‌ను ఈ నీటిలో ముంచి ముఖంపై ఉంచుకోవాలి. ఇలా ఐదారుసార్లు చేయాలి. ఇప్పుడు ఒక స్పూన్ పెరుగులో ఒక టీ స్పూన్ బియ్యం పిండిని కలుపుకుని బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట రుద్దుకోవాలి. ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగే స్తేసరి.

**రోజ్‌వాటర్**

గంధపు చెక్క పొడికి రోజ్‌వాటర్ కలిపి ఆ పేస్ట్‌తో ముఖానికి ప్యాక్ వేసుకోవాలి. ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. ఈ విధంగా చేయడం వల్ల బ్లాక్‌హెడ్స్ త గ్గడంతోపాటు చర్మం చల్లగా ఉంటుంది. ముఖం-ముక్కు మీద బ్లాక్ హెడ్స్ నివారించే చిట్కాలు నాలుగు టేబుల్ స్పూన్ల బేకింగ్‌సోడాకు ఒక టీ స్పూన్ డెడ్‌సీ సాల్ట్, రెండు స్పూన్ల నీటిని కలుపు కోవాలి. దీంతో చర్మాన్ని రుద్దుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఓట్‌మీల్ పౌడర్‌కు రోజ్‌వాటర్ కలుపుకుని ఆ పేస్ట్‌ను వేళ్లతో ముఖానికి రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడుక్కుంటే సరిపోతుంది. సాధారణ చర్మతత్వం ఉన్నవారు ముల్తానీ మట్టికి రోజ్ వాటర్ కలుపుకుని చర్మంపై రాసుకోవాలి. దీనివల్ల బ్లాక్‌హెడ్స్ తగ్గిపోవడమే కాకుం డా చర్మం నున్నగా అవుతుంది.

**మెంతి ఆకుల పేస్ట్**

మెంతి ఆకులను పేస్ట్‌లా దాన్ని చర్మంపై రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. ప్రతిరాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే కొన్ని రోజుల్లోనే బ్లాక్‌హెడ్స్ తగ్గిపోతాయి. పెరుగులో నల్లమిరియాల పొడివేసి బాగా కలిపి దాన్ని ముఖానికి రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడుక్కుంటే సరిపోతుంది.


**కొత్తిమీర రసం** తాజా కొత్తిమీర ఆకుల నుంచి తీసిన రసం ఓ టేబుల్‌స్పూన్, పసుపు అర టీ స్పూన్ తీసుకుని ఈ మిశ్రమాన్ని పడుకునే ముందు రాసుకోవాలి. ఉదయం లేచిన వెంటనే కడుక్కోవాలి. ఇలా ఓ వారం చేస్తే మంచి ఫలితాలు కన్పిస్తాయి. **ద్రాక్ష గుజ్జు**

ద్రాక్షపండ్ల గుజ్జును బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతంలో రాసుకోవాలి. ఆరిన తర్వాత గోరువెచ్చటి నీటితో కడు క్కుంటే సరిపోతుంది. 8. ఒక టేబుల్ స్పూన్ నిమ్మర సాన్ని, ఒక టేబుల్ స్పూన్ దాల్చినచెక్క పొడిని కలుపు కుని పడుకునే ముందు ముఖానికి రాసుకుని ఉద యాన్నే కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

# అధిక బరువును... తగ్గించుకునే మార్గాలు

ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఊబకాయంతో అధిక క్యాలరీలతో బాధపడుతున్నారు. మనం రెగ్యులర్ గా తీసుకొనే ఆహారాల ద్వారా మన శరీరానికి ఎన్ని క్యాలరీలను చేరవేస్తున్నాము? ఎన్ని క్యాలరీలు ఖర్చు అవుతున్నాయి అని తెలుసుకుంటే ఆశ్చర్యం కలగక మానదు. మరియు ప్రతి రోజూ మన శరీరానికి చేరే అదనపు క్యాలరీలను వేగంగా ఏవిధంగా బర్న్ చేయాలి అన్న విషయంలో ఆశ్చర్యం కలుగుతుంది. మనం చేసే ప్రతి పనికీ ఎంతో కొంత ఎనర్జీ అవసరం అవుతుంది మరియు కొంత మొత్తంలో మాత్రమే క్యాలరీలు కరుగుతాయి.

బరువు తగ్గించే టాప్ 16 లోక్యాలరీ ఇండియన్ ఫుడ్స్...! మనం ఎక్కువ క్యాలరీలున్న ఫుడ్ తీసుకోవడం వల్ల, ఎక్సెస్ క్యాలరీలను కరిగించుకోవడానికి అదనపు వ్యాయామాలు చేపట్టడం జరుగుతుంది కానీ, లేదంటే శరీరంలో కొవ్వు నిల్వలు ఉండవు. అయితే, దురదృష్టవశాత్తు, మనలో చాలా మంది బిజీ షెడ్యులల్లో వ్యాయామం చేయడానికి కూడా తగినంత



సమయం లేదని వ్యాయామం చేయరు. నిద్రాభంగం కలిగించే 10 హైక్యాలరీ ఫుడ్స్ కు చెక్ పెట్టండి మరి అదనపు క్యాలరీలను ఎలా బర్న్ చేయాలి? మీకోసం కొన్ని క్రేజీ పనుల ద్వారా క్యాలరీలను బర్న్ చేసుకోవచ్చు. ఈ క్రింది లిస్ట్ లో తెలిపిన క్రేజీ పనుల వల్ల వ్యాయామం కంటే ఎక్కువ క్యాలరీలను తగ్గించుకోవచ్చు...

**1:** మంచి ఫన్నీ జోక్స్ చెప్పుకొని 5-10నిముషాలు బిగ్గరగా నవ్వడం వల్ల మన శరీరంలో దరిదాపు 40 క్యాలరీలు ఖర్చు అవుతాయి.

**2:** రొమాటింక్ గా ఉండాలి. పాట్నర్‌తో శృంగారంలో పాల్గొనడం అనేది శరారీనికి ఒక మంచి వ్యాయామం వంటిది. పడకగదిలో 30 నిముషాలు పాట్నర్ తో గడపడం వల్ల శరీరంలో 200 క్యాలరీలు కరుగుతాయి.


**3:** 5 ఇష్టపడి పెట్టే ముద్దు వల్ల కనీసం 5 క్యాలరీలు తగ్గుతాయి.

**4:** మీరు ఎప్పుడూ చూయింగ్ గమ్ తినే అలవాటు ఉంటే? మీకో మంచి శుభవార్త...ఒక గంట సేపు చూయింగ్ గమ్ నమలడం వల్ల ఒంట్లో 11 క్యాలరీలను తగ్గించుకోవచ్చు.

**5:** మీ గర్ల్ ఫ్రెండ్ కు ఒక గంట సేపు టెక్ట్స మెసేజులు చేస్తుంటే చాలు 40 క్యాలరీలు తగ్గించు కోవచ్చు.

**6:** మీ ఇంట్లో పెంపుడు జంతువులుంటే వాటిని బయటకు తీసుకెళ్ళడం ద్వారా చాలా సుల భంగా ఒక గంటకు 200 క్యాలరీలను కరిగించు కోవచ్చు.

**7:** మీ పార్ట్నర్ ను 60నిముషాలు హగ్



చేసుకోవడం వల్ల 60 క్యాలరీలు బర్న్ అవుతాయి.

**8:** ఎక్కువ సమయం కూర్చొనే వారికంటే ఎక్కువగా తిరిగాడే వారిలో 25శాతం క్యాలరీలు బర్న్ అవుతాయి.

**9:** మీ పాట్నర్ తో కల్సి 15 నిముషాలు డ్యాన్స్ చేయడం వల్ల 75 కంటె ఎక్కుంగానే క్యాలరీలు బర్న్ అవుతాయి.

**10:** షాపింగ్ వెళ్ళినప్పుడు, రోటరీని 30 గంట పాటు ఇటు అటు తిప్పడం వల్ల సులభంగా వంద క్యాలరీలు బర్న్ అవుతాయి.



# మలబద్ధకం సమస్యకు అసలైన కారణం ఈ ఆహారాలే...

**ప్రస్తుత** రోజుల్లో చాలా మంది మలబద్దక సమస్యతో బాధపడుతున్నారు . మలబద్దం వల్ల దీర్ఘకాలంలో చాలా సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుంది. మలబద్దక సమస్యకు ప్రధాణ కారణం పౌష్టికాహార లోపం, మరియు ఒత్తిడి. ఈ సమస్యను నివారించు కోవడానికి కొన్ని ప్రత్యేకమైన ఆహారాలున్నాయి. వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం మంచిది. మలబద్దకం దీర్ఘకాలిక సమస్యగా మారినప్పుడు, డాక్టర్ ను సంప్రదించడం చాలా మంచిది మరియు డాక్టర్ ను కలవడం వల్ల డైజెస్టివ్ సమస్యను డయోగ్నోస్డ్ సమస్యను నివారించుకోవచ్చు. మలబద్దకం సమస్య ను నేచురల్ గా తగ్గించుకోవడానికి మనం రెగ్యులర్ గా తీసుకొనే ఆహారాల్లో ఫైబర్ ఎక్కువ ఉన్న (పండ్లు మరియు కూరలను) చేర్చుకోవాలి. ఇవి మలబద్దక సమస్యను నివారించంచడంలో గ్రేట్ గా సహాయపడు తాయి . ఇవి బౌల్ మీద ఒత్తిడి పెంచి తిన్న ఆహారం స్మూత్ గా జీర్ణం అయ్యేందుకు మరియు విసర్జనకు సహాయపడుతాయి . ఎక్కువగా ద్రవాలున్న ఆహారాలు మరియు పానీయాలు తీసుకోవడం వల్ల బౌల్ మూమెంట్ కు సహాయపడుతాయి. బౌల్ మూమెంట్ ప్రాసెస్ లో మన శరీరంలోని వివిధ రకాల టాక్సిన్స్ మరియు వేస్ట్ ప్రొడక్ట్స్ తొలగింపబడుతుంది. అందు వల్ల అలా వేస్ట్ ప్రొడక్ట్స్ మన శరీరం నుండి ప్రతి రోజూ బయటకు విసర్జించకుండా నిలుపుదల జరిగినప్పుడు ఆరోగ్యపరంగా వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. మలబద్దకంను నివారించే నేచురల్ అండ్ హెల్తీ ఫుడ్స్ మలబద్ద సమస్య నివారించుకోవడానికి కొంత మంది తక్షణ ఉపశమనం పొందడానికి కొన్ని మందులను వాడుతుంటారు, అవి విరేచనాలకు దారితీస్తాయి. మలబ్దక సమస్యను ప్రస్తుతానికి నివారించినా, వాటికి మీరు వ్యసన పరులుగా మారుతారు . కాబట్టి, అలా మందులతో అనారోగ్య సమస్యలకు గురి కాకుండా చాలా సున్నితంగా మలబద్దక సమస్యను నివారించుకోవడం కోసం మలబద్దకాని కారణం అయ్యే కొన్ని ఆహారాలను లిస్ట్ ను క్రింది విధంగా సూచించండం జరిగింది. వీటికి దూరంగా ఉన్నట్లైతే మలబద్దక సమస్యను నివారించుకోవచ్చు.

**బ్రెడ్:** వీట్ అండ్ బార్లీ బ్రెడ్ తో తయారుచేసిన బ్రెడ్. వీటిలో ఫ్రక్టాన్స్ మరియు గ్లూటెన్లు అధికంగా ఉంటాయి. చాలా మందిలో ఈ గ్లూటెన్స్ మరియు ఫ్రక్టాన్స్ జీర్ణం అవ్వకుండా శరీరంలోకి షోషింపకుండా ఉంటాయి. తర్వాత ఇది జీర్ణం కాకకపోతే పొట్టలో బ్యాక్టీరియా ఏర్పడే ప్రమాధం ఉంది. దాంతో పొట్టలలో గ్యాస్, పొట్ట ఉదరంలో నొప్పి, అసౌకర్యం మరియు ఇతర బౌల్ మూమెంట్ లక్షణాలు కలిగి ఉంటాయి.

**రెడ్ మీట్:** రెడ్ మీట్ ఒక్కటీ మలబద్దకానికి కారణం కావకపోవచ్చు భోజనంతో పాటు రెడ్ మీట్ తీసుకొన్నప్పుడు మీరు వెజిటేబుల్స్ ను తినకుండా ఉండటం వల్ల జీర్ణక్రియకు కష్ట అవుతుంది . కాబట్టి రెడ్ మీట్ తీసుకొన్న మంచి ఆహారం తీసుకోవడం మంచిది. మాంసాహారం తీసుకొన్న సలాడ్స్ మరియు బేక్ చేసిన బంగాళదుంపలు తీసుకోవడం మర్చి పోకండి.

కుక్కీస్ వీటిని రీఫైడ్ ఫ్లోర్ తో తయారుచేస్తారు ఇవి మలబద్ధకానికి కారణం అవుతాయి. ఈ ఆహారాలు గౌట్ ఆరోగ్యానికి అంత మంచివి కావు. కాబట్టి ఇలాంటి ఆహారాలను అకేషనల్‌గా తీసుకోవాలి. రెగ్యులర్ గా తీసుకోకూడదు.

**పండని పచ్చి అరటిపండ్లు:** పండని పచ్చి అరటిపండ్లు తినడం వల్ల మలబద్ధకానికి గురి చేస్తుంది. బాగా పండిన అరటిపండ్లలో న్యూట్రీషి యన్స్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మలబద్దక నివారణకు బాగా పండిన అరటిపండ్లను తీసుకోవాలి.


**చిప్స్** : బంగాళదుంప చిప్స్ లో ఫైబర్ తక్కువగా ఉంటుంది మరియు మీ పొట్టను చాలా త్వరగా ఫిల్ చేస్తుంది. అందువల్ల మీరు రెగ్యులర్ గా తీసుకొనే నార్మల్ మీల్స్ (పండ్లు మరియు కూరగాయల) ను తినకుండా మానేస్తుంటారు. పొటాటలో చిప్స్ ఎక్కువగా తినడం వల్ల మలబద్ధకానికి గురి చేస్తుంది.

**చాక్లెట్:** డార్క్ చాక్లెట్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని అంటారు. కానీ మోతాదుకు మించి తీసుకోవడం వల్ల మలబద్ధకానికి గురిచేస్తుంది. ప్రేగుయొక్క సంకోచవ్యాకోచాలకు అంతరాయం కలిగిస్తుంది. ఎక్కువ చాక్లెట్స్ తినడం వల్ల మలబద్ధకానికి దారితీస్తుంది.

**డైరీ ప్రొడక్ట్స్:** డైరీ ప్రొడక్ట్స్ లో చీజ్ మరియు ఇతర లోఫ్యాట్ డైరీ ప్రొడక్ట్స్ లో ఫైబర్ తక్కువగా ఉంటుంది మరియు ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలు జీర్ణక్రియను తగ్గించి మలబద్ధకానికి గురి చేస్తాయి. కాబట్టి మీ రెగ్యులర్ డైట్ లో వెజిటబుల్ లేదా ఫ్రూట్ సలాడ్స్‌ను తీసుకోవాలి.


# ముట్టుకుంటే కరెంటుషాక్ కొట్టే చేప!

**చే**పలను పట్టుకుంటే కరెంటు షాక్ కొడుతుందని చెబితే బహుశా ఎవరూ నమ్మరేమో కదూ.. అయితే ఇది పచ్చినిజం. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో నివసించే కాట్ ఫిష్ అని పిలువబడే చేప తనను పట్టుకున్న వారికి దాదాపు 300 వోల్టుల కరెంటు రుచిని చక్కగా చూపిస్తుంది. అయితే దీని పరిమా ణం చాలా తక్కువ ఉంటుంది కాబట్టి ఈ శక్తిని చేప శత్రువుల బారినుంచి తప్పించుకోవడానికి లేదా ఆహార సంపాదను ఉపయోగిస్తుంది. అందుకే ఈసారి నీళ్లలో దిగినప్పుడే ఏచేపనంటే ఆ చేపను పట్టుకోవ డానికి ప్రయత్నించకండి కరెంటు కొడుతుంది.



# చిత్రభాను







## రజనీకాంత్ రోబో '2.0' 3డి మేకింగ్...

రజనీకాంత్ హీరోగా భారీ చిత్రాల దర్శకుడు శంకర్ రోబో '2.0' అనే సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 2018లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 3డి ఎఫెక్టులతో ఈ సినిమా ఇండియన్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి కలిగించనుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి త్రీడీ మేకింగ్ వీడియోను విడుదల చేశారు. ఈ సినిమా కోసం రజనీకాంత్, అక్షయ్ కుమార్, శంకర్, టెక్నీషియన్లు ఎంత కష్టపడ్డారు అనేది ఈ వీడియో చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమా బాహుబలిని మించిన సంచలనం అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. దర్శకుడు శంకర్ మాట్లాడుతూ... "ఏదో పేరు కోసం 3డిలో ఈ సినిమా చేయలేదు. ఈ సినిమా స్క్రిప్ట్‌కు 3డి టెక్నాలజీ అవసరం అయింది. హాలీవుడ్ ఫిల్మ్ లో చాలా వరకు 2డి షూట్ చేసి ఆ తర్వాత వాటిని పోస్టు ప్రొడక్షన్ లో 3డిలోకి మార్చుతారు. అసలు 3డిలో మనం క్రియేట్ చేసే డెప్త్ అదుర్తేంగా ఉంటుంది. కానీ ఈ సినిమాని నేరుగా లేటెస్ట్ 3డి కెమెరాతోనే షూట్ చేశాం. నేను మానిటర్లో షాట్ చూస్తున్నపుడు, నేను అక్కడే ఉన్నట్లుగా, అక్కడే కథ జరుగుతున్నట్లుగా ఫీల్ అయ్యాను. ఇందులో చాలా విజువల్ ఎఫెక్ట్స్ సీన్స్, యాక్షన్ సీన్లు ఉన్నాయి. మీరు ఆ విజువల్ సీన్స్ ను, యాక్షన్ సీన్స్ ను 3డిలో బాగా ఎంజాయ్ చేస్తారు. అలాగే ఆడియన్స్ కూడా వాళ్ల స్టార్స్ ని వాళ్లకి బాగా దగ్గరగా చూడ్డానికి ఎగ్జైట్ అవుతారు. ఇది సినిమాను మించిన అనుభవం. ఆ అనుభవాన్ని 3డి టెక్నాలజీ ద్వారానే పూర్తిగా టాప్ చేయాలి. ఈ సినిమా చాలా మంది ప్రొడ్యూసర్స్ ను 3డిలో సినిమా తీయాలనేలా ప్రోత్సహిస్తుంది. చాలా థియేటర్స్ 3డి థియేటర్స్‌గా మారతాయనుకుంటున్నాను." అన్నారు.

## మన "ముద్దు" చూసి మీ ఆయన ఏమంటాడు?

### పరువు తీసేసిన విద్యా బాలన్



బాలీవుడ్ మొత్తం లోనూ ముక్కుకు మరీ సూటిగా మాట్లాడేవాళ్ళలో విధ్యాబాలన్ కూడా ఉంటుంది. ఒక్కోసారి విధ్యామాట్లాడేమాటలు కొందరిని మరీ ఇబ్బంది పెట్టిన సందర్భాలూ ఉన్నాయి. తెరమీద ఎంత బోల్డ్ గా కనిపిస్తుందో తెరబయట కూడా అంతే బోల్డంత బోల్డుగానే ఉంటుందీ అందాల భామ. చీరకట్టులో ఎంతగా నటించిందో "చీ పాడు" అనుకునే సీన్లలో కూడా అంతే బాగా నటించి చూపించిన విధ్యా ఈ మధ్య ఒక ముద్దు సీన్ వ్యవహారం లో అంతే ముద్దుగానూ, కొంత ఘాటుగానూ తన అభిప్రాయాన్ని చెప్పి అందర్నీ ఇంకోసారి ఆశ్చర్యంలో ముంచెత్తింది. "ఘన్‌చక్కర్" చిత్రంలో ఇమ్రాన్ హష్మితో కలిసి చేసిన ఒక ముద్దు సన్నివేశాన్ని గుర్తు చేసుకున్న ఆమె, ఆ సీన్ చేసే ముందు ఇమ్రాన్ అన్న మాటలు మరీ కామెడీగా అనిపించాయంటూ ఇలా చెప్పింది. . 'ఈ సీన్ చేశాక సిద్ధార్థ్ (విద్యా బాలన్ భర్త) ఏం అంటాడని అనుకుంటున్నావ్?' అనడిగాడు తను. వెంటనే నేను 'ఇది నా చివరి చెక్ అవుతుందని అనుకుంటున్నావా? నేను సినిమాలు ఆపేస్తాననుకుంటున్నావా? ఇలాంటి సీన్ చేసిన ప్రతిసారీ ఇలాగే ఎదుటివాళ్లతో మాట్లాడుతుంటావా?' అన్నాను" అని తెలిపింది. దటీజ్ విధ్యా..! అయినా అంతకన్నా హాట్ సీన్లలోనే నటించిన విధ్యా తన భర్త సహకారం లేకుండానే చేసి ఉంటుందా!? తనతో ముద్దు సీన్ చేసినందుకే ఇమ్రాన్ ఇలా అడిగి విధ్యా ఇచ్చిన షాక్ కి అవాక్కయ్యాడు. అవతలి వాళ్లు పెనలోప్ క్రజ్ లేదా సల్మా హయక్ లేదా ఎమ్మా స్టోన్ అయితే బాగుంటుంది." అంటూ చెప్పి తన ప్రొఫెషన్ మీద తన అభిప్రాయం ఏమిటో చెప్పేసింది. నేహా ధూపియాతో కలిసి ఆమె నటిస్తోన్న 'తుమ్హారీ సులు' నవంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

## రూ. 150 కోట్లు వసూలు చేసిన 'స్పైడర్'....




మహేష్ బాబు హీరోగా ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన 'స్పైడర్' మూవీ నెగెటివ్ టాక్ ఉన్నప్పటికీ బాక్సాఫీసు వద్ద వసూళ్ల పరంగా భారీ నెంబర్స్ నమోదు చేస్తోంది. ఈ చిత్రం తాజాగా వరల్డ్ వైడ్ గ్రాస్ రూ. 150 కోట్లను క్రాస్ అయినట్లు నిర్మాత ఠాగూర్ మధు అఫీషియల్‌గా ప్రకటించారు. బాక్సాఫీసు వద్ద 12 రోజుల్లో ఈ చిత్రం ఇంత పెద్ద భారీ మొత్తం వసూలు చేసిందని, ప్రపంచ వ్యాప్తంగా రూ. 150 కోట్ల గ్రాస్ కలెక్షన్ చేయడం ఆనందంగా ఉందని, ఇంత భారీ కలెక్షన్ల వర్షాన్ని కురిపించిన ప్రేక్షకులకు, మహేష్ అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు నిర్మాత ఠాగూర్ మధు ప్రకటించారు. స్పైడర్ మూవీ మహేష్ బాబు కెరీర్లోనే హయ్యెస్ట్ గ్రాస్ కలెక్షన్ సాధించిన చిత్రంగా నిలిచింది.

మహేష్ ఇప్పటి వరకు నటించిన చిత్రాల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదలైన చిత్రం కూడా ఇదే. సినిమా రూ. 150 కోట్ల గ్రాస్ మార్కును అందుకోవడానికి కారణం కేవలం మహేష్ బాబే అని అంటున్నారు. ఆయనకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ లో ఉన్న క్రేజ్ వల్లే ఇది సాధ్యమైందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## ఆస్కార్ బరిలో న్యూటన్ : 91

బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు నటించిన న్యూటన్ మూవీ ఈ ఏడాది ఆస్కార్ అవార్డుల కోసం ఎంపికైంది.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సమాచార శాఖ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆస్కార్ అవార్డుల కోసం మనదేశం తరుపున న్యూటన్ మూవీని అధికారికంగా నామినేట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద వసూళ్ళ వర్షం కురిపించిన బాహుబలి2 , దంగల్, గౌతమిపుత్ర శాతకరి? చిత్రాలు న్యూటన్ ముందు తేలిపోయాయి. అమిత్ వి.మసుర్‌కర్ దర్శకత్వంలో రూపొందిన న్యూటన్ చిత్రం ఈ రోజే విడుదల అయింది. ఈ మూవీకి పలువురు ప్రముఖుల ప్రశంసలు లభించాయి. ఇంత వరకూ ఇడియాకు సంబంధించిన సినిమాలేవీ ఈ కేటగిరిలో అవార్డును సంపాదించలేకపోయాయి.

## మంచు లక్ష్మి ట్వీట్... రచ్చ రచ్చ!



మంచు లక్ష్మి చేసిన ఓ ట్వీట్ ట్విట్టర్లో రచ్చ రచ్చ అయింది. ఆమెను ఫాలో అవుతున్న కొందరు అభిమానులు, నెటిజన్లు ఆమె ట్వీట్ మీద భారీగా స్పందించారు. కొందరు ఆమెకు కౌంటర్ ఇస్తే, మరికొందరు సపోర్టు చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడటంతో రోడ్లు పాడైపోయి చాలా చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్స్ ఎదురువుతున్నాయి. హైటెక్స్ ప్రాంతంలో మంచు లక్ష్మి కారు కూడా ట్రాఫిక్‌లో గంటన్నర పాటు ఇరుక్కుంది. దీంతో చిర్రెత్తిన ఆమె ఓ ట్వీట్ చేశారు. హైటెక్స్ ప్రాంతంలో గంటన్నర పాటు ట్రాఫిక్ లో ఇరుక్కు పోయాను. రాజకీయ నాయకులు ప్రోటోకాల్ లేకుండా మన లాగా ఇలాంటి ఈ దారిలో ప్రయాణించి ఇక్కడ పరిస్థితి ఏమిటో చూస్తే వారికి మన పెయిన్ ఏమిటో తెలుస్తుంది.... అంటూ ట్వీట్ చేశారు. మంచు లక్ష్మి చేసిన ట్వీటుకు రస్నా అనే అమ్మాయి....స్పందిస్తూ ఆసక్తికర కామెంట్ చేసింది. మీలాంటి వారు వీఐపీ దర్శనాల పేరుతో తిరుమలకు వచ్చినపుడు మాకు ఇలాంటి ఆలోచనలే వస్తాయి. నువ్వు కూడా మాలాగే వీఐపీ పాస్ లేకుండా సాధారణ క్యూ లైన్లలో నిల్చుని దర్శనం చేసుకుంటే మా పరిస్థితి ఏమిటో అర్థమవుతుంది అంటూ ట్వీట్ చేసింది.

రస్నా ట్వీటుకు మంచు లక్ష్మి రిప్లై ఇస్తూ.... నువ్వు కూడా విఐపీ దర్శనం చేసుకోవచ్చు. దానికి నువ్వు డబ్బులు పే చేస్తే సరిపోతుంది. అది రోడ్ల లాగా అందరికీ కామన్ కాదు. నీలాగా మాటలు వదిలేయడం సులభమే. బి వెల్.... అంటూ రిప్లై ఇచ్చింది.ఈ సారి మంచు లక్ష్మి ట్వీటుకు రస్నా దిమ్మదిరిగే రిప్లై ఇచ్చింది. వావ్ నేను కూడా విఐపీ కావొచ్చన్నమాట. అయితే విఐపీ అయిపోతా.... సాధారణ ప్రజలను క్యూలో మరింత వెయిట్ చేసేలా చేస్తా. విఐపీ అయితే ఇలాంటివి చాలా ఈజీ కదా. బి స్ట్రాంగ్.... అంటూ కౌంటర్ ఇచ్చింది.



# సైన్సు పరిశోధనలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది



**- మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం : పరిశోధనా ఫలాలు సామాన్యులకు అందుబాటులోనికి తెచ్చేలా కృషి జరగాలని రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. అదివారం ఉదయం స్థానిక బుల్లయ్య కళాశాలలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశోధనలను ప్రోత్సహిస్తుందన్నారు. మన విద్యార్థులు వివిధ అంశాలలో ప్రావీణ్యత సంపాదించి పరిశోధక ఫలాలను సామాన్య మానవునికి చేరుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్రోతో ఎన్నో ఒప్పందాలు చేసుకుంద న్నారు. వర్షపాతం వివరాలు, పిడుగులు ఏ సమయంలో ఎక్కడ పడతాయో తెలుసుకొని ఆయా ప్రాంతాల ప్రజలను అప్రమత్తులను గావించి ప్రాణనష్టాన్ని నివారించు కుంటున్నామన్నారు. పిల్లలకోసం ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్లను నిర్వహిస్తున్నామన్నారు. ఇస్రో ప్రతినిధి జి. సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రయోగాలవలన సామాన్యునికి కలిగే ఉపయోగాలను తెలియజేయడం ఈ వారోత్సవాల ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుల్లయ్య కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మధుకుమార్ ప్రసంగించారు. తదుపరి మంత్రి కళాశాలలో ఇస్రో ఏర్పాటుచేసిన ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## భవిష్యత్తులో గోల్ఫ్ టోర్నమెంటులు తరచుగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**



విశాఖపట్నం : గోల్ఫ్ టోర్నమెంటులు నిర్వహించడం ఎంతో ఉత్సాహన్నిఇస్తుందని, ఇటువంటివి తరుచుగా నిర్వహింపబడాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక ఈస్ట్‌పాయింట్ గోల్ఫ్‌క్లబ్‌లో నిర్వహించినఫిన్ టెక్ - వాలీ - టై - గోల్ఫ్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవానికి వారు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జరగనున్నబ్లాక్ చైన్‌బిజినెస్‌కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ గోల్ఫ్ టోర్నమెంట్‌కు అవకాశం ఏర్పిడిందన్నారు. ఈ స్టపాయింట్ గోల్ఫ్‌క్లబ్‌ను ఉత్తమ ప్రమాణాలతో నిర్వహిస్తున్నారని, దీనికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారాలను అందిస్తామన్నారు.

## శిఖర్ ధావన్ టచ్‌లోకి రావాలి : కోహ్లి



న్యూఢిల్లీ : ఆస్ట్రేలియాపై టీ20 సిరీస్‌లో భారత్ ఆధిపత్యం కొనసాగాలంటే ఓపెనర్ శిఖర్ ధావన్ మళ్లీ ఫామ్‌లోకి రావాలని కెప్టెన్ విరాట్ కోహ్లి అభిప్రాయపడ్డాడు. ఇటీవల శ్రీలంకతో ముగిసిన సుదీర్ఘ సిరీస్‌లో టెస్టు, వన్డే ఫార్మాట్‌లోనూ ధావన్ శతకాలు బాదిన విషయం తెలిసిందే. అయితే.. తన భార్యకి ఆరోగ్యం బాగోలేకపోవడంతో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ నుంచి తప్పుకున్న ధావన్.. శనివారం మళ్లీ రాంచీ టీ20తో జట్టులోకి పునరాగమనం చేశాడు. వర్షం కారణంగా డక్వర్త్ లూయిస్ పద్ధతిలో భారత్ లక్ష్యాన్ని ఆరు ఓవర్లలో 48 పరుగులుగా నిర్ణయించగా.. ధావన్ నెమ్మదిగా బ్యాటింగ్ చేసి చివర్లో ఉత్కంఠ పెంచాడు. కానీ.. మరో ఎండ్‌లో ఉన్న కెప్టెన్ విరాట్ కోహ్లి (22: 14 బంతుల్లో 3x4) చివర్లో బౌండరీలు బాది 3 బంతులు మిగిలి ఉండగానే భారత్‌కి విజయాన్ని అందించాడు. శ్రీలంకతో సిరీస్ సమయంలో శిఖర్ ధావన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఇప్పటికీ అతను జట్టులో మెరుగైన ఆటగాడు. ఆస్ట్రేలియాపై కూడా మిగిలిన రెండు టీ20ల్లోనూ ధావన్ రాణిస్తే భారత్ జట్టు ఆధిపత్యం కొనసాగుతుంది అని కెప్టెన్ విరాట్ కోహ్లి ధీమా వ్యక్తం చేశాడు.

# త్యాగాలకు భయపడం

**- హత్యా రాజకీయలపట్ల సీపీఎం సిగ్గుపడాలి**

**- బీజేపీ, ఆరెస్సెస్ కార్యకర్తల ధైర్యసాహసాలు ప్రశంసనీయం**

**- హత్యా రాజకీయాలకు వ్యతిరేకంగా సత్యాగ్రహాలు నిర్వహించాలి**

**- జన రక్ష యాత్రలో అమిత్ షా**



న్యూఢిల్లీ : త్యాగాలకు వెనుకాడబోమని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా చెప్పారు. కేరళలో బీజేపీ, ఆరెస్సెస్ కార్యకర్తలను దారుణంగా హతమారుస్తు న్నారంటూ సీపీఎం, ముఖ్యమంత్రి పినరయి విజయన్‌లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాజకీయ హత్యల్లో ఎక్కువగా ముఖ్యమంత్రి స్వస్థలంలోనే జరుగుతుండటం పట్ల సీపీఎం సిగ్గుపడాలన్నారు. సీపీఎం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఇటువంటి దారుణాలు జరుగుతు న్నాయన్నారు. ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమం జన రక్ష యాత్రలో ఆయన మాట్లాడారు.

కేరళలో అధికారంలో ఉన్న సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న జన రక్ష యాత్ర నుంచి ఆయన అర్థాంతరంగా ఢిల్లీ వచ్చిన సంగతి తెలిసిందే.

ఢిల్లీలో ఆదివారం నిర్వహించిన జన రక్ష యాత్రలో అమిత్ షా మాట్లాడుతూ బీజేపీ, ఆరెస్సెస్ కార్యకర్తల ధైర్యసాహసాలను ప్రశంసిం చారు. కేరళలో అనేక దారుణాలు జరుగు తున్నప్పటికీ నిరుత్సాహపడకుండా పోరాడుతున్నా రన్నారు. తూటాతో ప్రాణాలు తీసేయవచ్చునని, భయపెట్టడానికి తమ కార్యకర్తల శరీరాలను ముక్కలుగా కోసేయవచ్చునని, అయినప్పటికీ తాము త్యాగాలకు భయపడబోమని నొక్కి వక్కాణించారు.

# గీతం లో నిర్భయ వర్క్‌షాప్

విశాఖపట్నం : బాలికలలో ఆత్మ రక్షణా పద్ధతులపై అవగాహన కలిగించటానికి గాను గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పర్యవేక్షణలో శనివారం నిర్భయ పేరిట వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు జి.వేణు హాజరై వివిధ సందర్భాలలో బాలికలు ఆత్మరక్షణకు ఏ విధంగా సిద్ధం కావచ్చో వివరించారు. సమాజంలో నేర సంస్క ృతి పెరుగుతున్న నేపథ్యంలో మహిళలు మానసికంగానే కాక శారీరకంగా బలమైనవారుగా తయారు కావాలని కొద్దిపాటి ఆత్మరక్షణ పద్ధతులను తెలుసుకోవడం ద్వారా వేదింపులకు పాల్పడే వారిని ఎదుర్కోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఆత్మరక్షణకు సంబంధించిన పలు వీడియో చిత్రాలను చిన్నపాటి మెళకువలను ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మహిళలలో ఆత్మ విశ్వాసాన్ని పెంచడానికి కరాటే వంటివి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఇన్‌ఛార్జి అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ టి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ బి.స్వామి మృతికి గీతం 'వర్సిటి సంతాపం

ప్రముఖ విద్యారంగ నిపుణులు, గీతం విశ్వవిద్యాలయం పాలకమండలి మాజీ సభ్యులు ప్రొఫెసర్ బి.స్వామి మృతికి గీతం విశ్వవిద్యాలయం తన సంతాపాన్ని తెలియజేసింది.



విశాఖ ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ తల్లి తైనాల దాలమ్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న జైభారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు బొగ్గ శ్రీను, కొల్లాబత్తుల వెంగళరావు మరియు తదితరులు.






VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com